కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 10, మే 2026 | 16 పేజీలు


## హానీ ట్రాప్ అంటూ ..

# భగీరథ్ ఫిర్యాదు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

పేట్‌బషీరాబాద్‌లో కేసు నమోదు కావడానికి ముందే,కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో బండి సాయి భగీరథ్ తనపై హానీ ట్రాప్ జరిగిందంటూ ఫిర్యాదు చేసినట్లు ఒక ప్రకటనలో శనివారం పేర్కొన్నారు.. ఆ పిర్యాదులోకామన్ ఫ్రెండ్ ద్వారా తనకు ఓ అమ్మాయితో పరిచయం ఏర్పడిందని, ఆ కుటుంబం తమను తాము గౌరవప్రదమైన వ్యక్తులుగా చెప్పుకుంటూ తనతో స్నేహం పెంచుకున్నారని భగీరథ్ పేర్కొన్నారు.

2లో...

## నేటి నుంచి కొండగట్టులో హనుమాన్ పెద్ద జయంతోత్సవాలకు..

# అంకురార్పణ



- నేడు అంజన్న చెంతకు భద్రాచలం రామన్న పట్టు వస్త్రాలు
- అంజన్నకు పట్టు వస్త్రాలు పంపనున్న రాష్ట్ర ప్రభుత్వం
- యాగశాలకు చేరిన ఉత్సవ మూర్తులు
- అత్యంత వైభవంగా జయంతికి ఏర్పాట్లు
- వేలాదిగా తరలిరానున్న హనుమాన్ దీక్షపరులు

మల్యాల, ప్రభాతవార్త

రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో నేటి నుండి మూడు రోజులపాటు జరిగే హనుమాన్ పెద్ద జయంతోత్సవాలకు శనివారం సాయంత్రం 6:30కి అంకురార్పణ చేశారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకుల వేదమంత్రోచ్ఛరణలతో జయంతి ఉత్సవాలను ప్రారంభించారు, ఈ సందర్భంగా యాగశాల శుద్ధి పుణ్యాహవాచనం అఖండ దీప స్థాపనతో జయంతి ఉత్సవాలకు అంకురార్పణ గావించారు, అంతేకాకుండా ఆలయంలో శ్రీ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు గావించిన అనంతరం మంగళ వాయిద్యాలతో ఉత్సవమూర్తులను పల్లకిలో ఊరేగింపుగా యాగశాలకు తరలించారు,

పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా వేలాదిమంది భక్తులు చేపట్టిన హనుమాన్ దీక్షలను శ్రీ స్వామివారి సన్నిధిలో విరమణకు కొండగట్టుకు రానున్నారు, దీంతో కొండగట్టు కు అంజన్న భక్తుల దండు తో కాషాయం వర్ణం కానుంది, శ్రీ స్వామివారి పెద్ద జయంతి 12 శ్రీ స్వామివారికి శ్రేష్టమైన మంగళవారం కలిసి రావడం కొండగట్టుకు భారీ సంఖ్యలో దీక్ష స్వాములతో పాటు సాధారణ భక్తులు పోటెత్తనున్నారు, తెలంగాణ రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్గఢ్, మధ్యప్రదేశ్ ల నుండి కూడా అంజన్న దీక్షలు చేపట్టిన భక్తులు ఈ జయంతోత్సవాలకు వేలాదిగా తరలివచ్చి శ్రీ స్వామివారి సన్నిధిలో దర్శనం చేసుకుని మొక్కులు





2లో..



2లో..

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు

# విజయవంతం చేయాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశం
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు నిర్వహించనున్న విద్యాశాఖ వారోత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుండి 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక, ధాన్యం కొనుగోలు, జనగణన మరియు రైతు రిజిస్ట్రీ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు.



ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఏడు రోజుల పాటు సాగే విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యాసంస్థల్లో నూతన పనులకు శంకుస్థాపనలు చేయాలని, పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించని విద్యార్థుల కోసం

## ధాన్యం కొనుగోళ్లలో

# వేగం పెంచాలి



2లో..

- వెనువెంటనే దాన్నే బస్తాలు తరలించాలి
- ధాన్యం వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి
- రైతులను ఇబ్బందులు పెట్టవద్దు
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచి తూకం వేసిన ధాన్యాన్ని వెనను వెంటనే తరలించాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్, శనివారం జగిత్యాల జిల్లాలోని వరి ధాన్యపు కొనుగోలు ప్రక్రియ ఎలాంటి ఆటంకాలు

# నేటి నుండి కొండగట్టులో హనుమాన్ పెద్ద జయంతోత్సవాలకు అంకురార్పణ

**మొదటి పేజీ తరువాయి..**

చేసుకుంటారు, ఇరుముడితో వచ్చే దీక్ష పరులు మాల విరమణ కూడా కొండగట్టు అంజన్న సన్నిధిలోనే చేసుకోవడం సెంటిమెంట్ కావడంతో ఈ నెల 10 నుండి 12 వరకు జరిగే ఉత్సవాలకు రెండు లక్షలకు పైగానే భక్తులు వచ్చే అవకాశం ఉంది, కాగా స్వామి వారి జయంతి కి ముందే అనేకమంది పాదయాత్రల ద్వారా కొండగట్టుకు చేరుకొని దీక్షల విరమణలు కూడా మొదలుపెట్టారు, ఇదిలా ఉండగా జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకుగాను ఆలయ అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లను చేస్తున్నారు, ఇప్పటికే చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పి అశోక్ కుమార్ వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాలు నిర్వహించి జయంతి సక్సెస్ చేయాలని తగు ఆదేశాలను జారీ చేశారు, దీంతో కొండగట్టుకు భారీ సంఖ్యలో తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సాఫీగా మాల విరమణ , స్వామివారి దర్శనం కల్పించేందుకు గాను అధిరులను తగిన ఏర్పాట్లను చేస్తున్నారు, లడ్డు ప్రసాదాలను కూడా పెద్ద మొత్తంలో సిద్ధం చేసి అదనపు కౌంటర్ల ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు, కోనేరులో ప్రతి మూడు గంటలకు ఒకసారి నీటిని శుభ్రపరచడమే కాకుండా ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా చేయడం, చలువ పందిళ్ళు కట్టుదిట్టమైన భారీ కేడింగ్, తాగునీటి కేంద్రాలు, వైద్య సిబ్బందితో శిబిరాలు ఏర్పాటు చేయడమే కాకుండా సుమారు 1000 మంది పోలీసులతో భారీ పోలీసు బందోబస్తును కూడా ఏర్పాట్లు చేస్తున్నారు, కొండగట్టుకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో అంజన రెడ్డి తెలిపారు,!!!నేడు అంజన్నకు పట్టు వస్త్రాల సమర్పణజయంతి ఉత్సవాల సందర్భంగా శ్రీ స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ఈవో అంజన రెడ్డి తెలిపారు, ఆదివారం రోజు భద్రాచలం రామచంద్ర స్వామి ఆలయం నుండి కొండగట్టు అంజన్నకు పట్టు వస్త్రాలు , తలంబ్రాలతో భద్రాచలం ఆలయ అధికారులు తీసుకురానున్నట్లు, అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున కూడా చొప్పదండి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలను శ్రీ స్వామివారికి సమర్పించేందుకు వస్తారని ఈ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా ఎదుర్కొని శ్రీ స్వామివారికి సమర్పించడం ఉన్నట్లు ఈవో అంజన రెడ్డి తెలిపారు,, కాగా, మాల విరమణ మండపంలో భక్తుల దీక్ష విరమణకు 500 మంది అర్చకులను, కేశఖండనకు 1500మంది నాయి బ్రాహ్మణులను ఏర్పాటు చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు,

# మూల మలుపుల్లో ఆటంకాలెన్నో...!

**ఇదీ నా అడ్డా.. తోపుడు బండ్లోళ్ళ జులుం !!**

**బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ దుస్థితి**

( పరకాల ప్రభాతవార్త )

అది పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్.నాలుగు ప్రధాన రహదారులకు కేంద్ర బిందువు. ఆ ప్రాంతంలో బస్ స్టేషన్ కూడా ఉంది. ఆ నాలుగు రహదారుల్లో మూడు ప్రధాన రహదారులను 100 ఫీట్ల రోడ్లు విస్తరించారు. అయినా వంద ఫీట్ల రోడ్డేమోగానీ అవి సింగల్ రోడ్డు కన్నా ఆక్రమణకు గురయ్యాయి. అడ్డగోలుగా తోపుడు బండ్లు ఆ మూడు ప్రధాన రహదారుల్లో తమ అడ్డాలంటూ లక్షలాది రూపాయల వ్యాపారం చేస్తున్న వారి ముందు పెట్టుకుని ఇటు రహదారిని, అటు వ్యాపారులను పట్టిపీడిస్తున్నారు. ఇక్కడ అధికారులు ఉన్నా లేనట్టే అన్న చందంగా వేతనాలకే పరిమితం అయినారు. రహదారుల శాఖ, పురపాలక శాఖ, పోలీసు శాఖలు వేతనాలు తీసుకుంటున్నారంటే ప్రభుత్వం దృష్టిలో ఉన్నట్లే లెక్క. పరకాల నియోజకవర్గ కేంద్రానికి నాలుగు జంక్షన్ లు మంజూరు కాగా, వాటిలో మూడు పూర్తి నిర్మాణం చేశారు. నాలుగవది బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ నిర్మించాల్సి



ఉండగా ఎన్నికల గ్రహణం వచ్చింది. ప్రభుత్వం మారింది. పరకాలకు దరిద్రంగా మారింది. దాంతో చౌరస్తా సెంటర్ వద్ద గల రహదారుల మూల మలుపులో ఆటంకాలెన్నో జనాలను ఇబ్బందులకు గురి చేస్తున్న నివారణ చర్యలు శూన్యం. పడమర వైపున హుజురాబాద్ రహదారి. సెంటర్ మూల మలుపు నుంచి రహదారి వెంట, తూర్పు వైపున రహదారిలో హన్మకొండ భూపాలపల్లి రోడ్డు ఇక్కడ కూడా ఆటంకాలెన్నో. దక్షిణం వైపున అంబాల హన్మకొండ రహదారి ఇది కూడ మూల మలువు నుంచి రహదారి వెంట అన్ని ఆటంకాలే. అంతా తోపుడు బండ్ల మయం. ఉత్తరం వైపున పట్టణ ప్రధాన సిసిఐ రహదారి ఉంటుంది. ఇది ఆవారాగాళ్ళకు, వైట్ కాలర్ లకు, రౌడీ షీటర్ లకు అడ్డా. ఆ మూల మలువు వద్ద ఉన్న హోటళ్ళు, షాపుల ముందు ద్విచక్ర వాహనాలు నిలిపి గంటల తరబడి వదిలేస్తారు. కొందరైతే ఇదీ నా అడ్డా అన్న తరహాలో దౌర్జన్యకరంగా నడిరోడ్డు మీదనే వాహనాలు నిలిపి బాతాఖానీ కొడుతుంటారు. అక్కడ ట్రాఫిక్ జామ్ అయినా హారన్ మోత మోగిస్తున్నా జాన్ తానై అన్న తరహాలో జులుం చెలాయిస్తారు. కాగా బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద మూల మలుపుల చెంత ట్రాఫిక్ పోలీస్ ఉంటే తప్ప రద్దీని నివారించలేరన్నది ఇక్కడ సాక్షాత్కరిస్తోందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే అంబులెన్స్ వచ్చినా,స్కూల్ పిల్లల వాహనాలు వచ్చినా అడ్డగా ఉన్న వాహనాలను మాత్రం తొలగించరు. కొందరైతే ఇతర గ్రామాలకు వెళ్లే ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు ఉదయాన్నే రోడ్డు పక్కన వాహనాలు నిలిపి, సాయంత్రం వచ్చి తీసుకుపోవడం గమనార్హం.ఖాళీ జాగా కనిపిస్తే చాలు అదే వారికి పార్కింగ్. ఈ దురహంకార పద్ధతిని మార్చేదెవరూ?ఎవరూ రావాలి! అని జనం ప్రశ్నిస్తున్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**కమలాపూర్, గూడూరుల్లో ఘనంగా శోభాయాత్రలు**

కమలాపూర్: ప్రభాత వార్త.

హనుమాన్ జయంతి పురస్కరించుకుని కమలాపూర్ మండల వ్యాప్తంగా భక్తి శోభ వెల్లివిరిసింది. కమలాపూర్ మండలంలోని కమలాపూర్, గూడూరు గ్రామాల్లో హనుమాన్ శోభాయాత్రలు అత్యంత వైభవంగా జరిగాయి. కమలాపూర్ లో భక్తి పారవశ్యం కమలాపూర్ మండల కేంద్రంలోని తీగల బావి కుటీరం హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కమలాపూర్ గ్రామంలోని పనుగట్ల నుంచి తీగల బావి కుటీరం వరకు కాషాయ వస్త్రాలు ధరించిన దీక్షపరులు "జై శ్రీరామ్" నామస్మరణతో, డీజే సౌండ్స్ మోతల మధ్య భజనలు, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా కదిలారు. భక్తుల నినాదాలు, బాణసంచా వెలుగులతో కమలాపూర్ వీధులు భక్తి పారవశ్యంలో మునిగితేలాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పబ్బు సతీష్, వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు తుమ్మ శోభన్ బాబు, బండి కళాందర్ తదితరులు పాల్గొని హనుమాన్ స్వామి ఆశీస్సులు అందుకున్నారు.



గూడూరులో అంగరంగ వైభవం

అదే ఉత్సాహం గూడూరు గ్రామంలోనూ కనిపించింది. గూడూరులో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి వీధి గుండా శోభాయాత్ర కొనసాగింది. మార్గమధ్యంలో భక్తులు కొబ్బరికాయలు కొట్టి, మంగళ హారతులతో శ్రీ అభయాంజనేయ స్వామిని ఘనంగా స్వాగతించారు. "జై హనుమాన్" నినాదాలతో గ్రామం మారుమోగింది. భక్తుల భక్తి ప్రపత్తుల మధ్య శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రెండు గ్రామాల్లోనూ భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం విశేషం. హనుమాన్ ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా, సుఖశాంతులతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలు విజయవంతం చేయాలి

**మొదటి పేజీ తరువాయి..**

ప్రత్యేక విద్యా శిబిరాలు మరియు వర్క్ షాప్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా బడి బయట ఉన్న పిల్లలను చేర్పించాలని, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి విద్యా వేడుకలను పండుగలా జరపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# ధాన్యం కొనుగోళ్ల లో వేగం పెంచాలి

**మొదటి పేజీ తరువాయి..**

లేకుండా అత్యంత సాఫీగా జరుగుతోందని జిల్లా రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం సేకరణ ముమ్మరంగా సాగుతోందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూధాన్యం తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేశామని, లారీల లభ్యతతో పాటు, రవాణాలో ఎక్కడా జాప్యం జరగకుండా ఉండేందుకు ట్రాక్టర్లను కూడా వినియోగిస్తున్నామని, దీనివల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు త్వరితగతిన చేరుతోందని, రైతులు పండించిన పంటకు వెంటనే నగదు అందేలా ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి తక్షణమే వివరాలను ఆన్‌లైన్ లో నమోదు చేసి, రైతుల ఖాతాల్లోకి నగదు జమ అయ్యేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, బ్యాంకింగ్ సేవలు రెండవ శనివారం ఆదివారం వంటి సెలవు దినాల్లో కూడా అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేశామని, తద్వారా పేమెంట్ల ప్రక్రియ నిరంతరాయంగా సాగుతుందని ఆయన పేర్కొన్నారు.జిల్లాలో ఇప్పటి వరకు 88,156.400 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు పూర్తి కాగా, అందులో 73,303.000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే మిల్లులకు విజయవంతంగా రవాణా చేయడం జరిగింది. అలాగే 4,070 మంది రైతుల ఖాతాల్లో రూ. 69.54 కోట్ల నగదును ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిందని తెలిపినారు. మిగితా నగదును త్వరగా జమచేయనున్నట్లుగా తెలిపినారు. జిల్లాలోని ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా ఇచ్చారు. కొనుగోలు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, అధికారులు మరియు కేంద్రాల నిర్వాహకులు సమన్వయంతో పనిచేస్తూ ప్రక్రియను సాఫీగా ముందుకు తీసుకెళ్తున్నారని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ఈ చర్యల వల్ల వరి ధాన్యపు కొనుగోలు ప్రక్రియ జిల్లాలో ఎంతో క్రమబద్ధంగా మరియు రైతులకు అనుకూలంగా సాగుతోందని కలెక్టర్ గారు స్పష్టం చేశారు.

# హనీ ట్రాప్ అంటూ భగీరథ్ ఫిర్యాదు

**మొదటి పేజీ తరువాయి..**

స్నేహితుల బృందంతో కలిసి తాము విజయవాడ, అరుణాచలం, తిరుమల వంటి పుణ్యక్షేత్రాలను కూడా సందర్శించినట్లు తెలిపారు. కొంతకాలం తర్వాత ఆ అమ్మాయి, తల్లిదండ్రులు తనపై ఆమెను వివాహం చేసుకోవాలని ఒత్తిడి చేస్తూ, బెదిరింపులకు పాల్పడ్డారని ఆయన ఫిర్యాదులో వివరించారు. పెళ్లికి నిరాకరించడంతో, తనపై తప్పుడు క్రిమినల్ కేసులు పెడతామని, వేధింపులు, శారీరక సంబంధం ఉన్నట్లు ఆరోపణలు చేస్తామని వారు భయపెట్టారు.వారి బెదిరింపులకు భయపడి తాను ఇప్పటికే రూ.50వేలు చెల్లించానని, అయినప్పటికీ వారు సంతృప్తి చెందకుండా మరో రూ.5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని భగీరథ్ పేర్కొన్నారు.డబ్బులు ఇవ్వకపోతే తల్లి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరిస్తున్నట్లు ఫిర్యాదులో తెలిపారు.ఒక అమ్మాయి తనను ట్రాప్‌లో దించి,పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.ఇదే వ్యక్తులపై గతంలో (ఏప్రిల్ 21, 2026న) తన స్నేహితులు కొందరు నిర్మల్ పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారని,అక్కడ కూడా ఒక ఎఫ్.ఐ.ఆర్ నమోదైనట్లు భగీరథ్ తన ఫిర్యాదులో ప్రస్తావించారు.అయితే భగీరథ్ ప్రస్తావించిన అంశంపై నిర్మల్ జిల్లా పోలీసులను వివరణ కోరగా అక్కడ ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలిపారు.ఈ మేరకు కరీంనగర్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ లో పోలీసులు బిఎన్ఎస్ లోని 308(5), 351(2), 61(2) సెక్షన్ల కింద భగీరథ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

# వివాహిత మృతి మిస్టరీ .. హత్యా? ఆత్మహత్యా?

**వేములవాడ రూరల్ ప్రభాత వార్త:**



వేములవాడ రూరల్ మండలంలోని నూకలమర్రి గ్రామంలో దివ్య (25) అనే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఇంట్లో దూలానికి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని తొలుత సమాచారం వెలువడగా, అత్తమామలే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం మెట్లచిట్టాపురం గ్రామానికి చెందిన గుగ్లోతు దివ్యకు ఐదేళ్ల క్రితం నూకలమర్రి గ్రామానికి చెందిన గుగ్లోతు వినోద్‌తో వివాహం జరిగింది. వీరికి రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. ఉపాధి నిమిత్తం భర్త వినోద్ సుమారు 16 నెలల క్రితం గల్ఫ్ దేశానికి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.దివ్య కొద్ది రోజులుగా తన తల్లిగారింట్లో ఉంటుండగా, శుక్రవారం మధ్యాహ్నం ఆమె తండ్రి నూకలమర్రి ఇంటి వద్ద దింపి వెళ్లినట్లు సమాచారం. అనంతరం కొద్దిసేపటికే ఆమె ఇంట్లో ఉరివేసుకున్న స్థితిలో కనిపించినట్లు స్థానికులు చెబుతున్నారు.అయితే ఇది ఆత్మహత్య కాదని, అత్తమామలే దివ్యను హత్య చేసి ఉరివేసినట్లు చూపిస్తున్నారని మృతురాలి బంధువులు ఆరోపిస్తూ వేములవాడ ఏరియా ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రి పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో పోలీసులు అదనపు బందోబస్తు ఏర్పాటు చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం తరలించి, కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో ఉద్రిక్తత నెలకొనకుండా పోలీసు పహారా కొనసాగుతోంది.

## దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలి

**-ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజ్**

**-పెద్దపల్లిలో దళిత క్రైస్తవుల హక్కుల సాధన సమావేశం**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ (ఏఐసిఎఫ్) పెద్దపల్లి కోఆర్డినేటర్ పల్లె శాంతిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి పట్టణంలోని బేతేలు చర్చిలో దళిత క్రైస్తవుల హక్కుల సాధన కోసం పెద్దపల్లి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె శాంతిరాజ్ మాట్లాడుతూ దేశ మూలవాసులైన దళిత క్రైస్తవులకు ప్రభుత్వాలు సరైన న్యాయం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి మతం మారితే కుల రిజర్వేషన్లు తొలగించడం రాజ్యాంగ సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. దళిత క్రైస్తవులకు జరుగుతున్న అన్యాయాలపై తోటి క్రైస్తవ నాయకులు స్పందించాలని కోరారు. ఈ సందర్భంగా దళిత క్రైస్తవుల సమస్యలపై కవిత చదువుతూ పాట పాడారు. అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నతనియేల్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కింద షెడ్యూల్డ్ కాస్ట్ ఆర్డర్ 1950 క్లాస్ 3 లోని మతపరమైన నిబంధనలు చట్టవిరుద్ధమని అన్నారు. వీటిని వెంటనే తొలగించి ఎస్సీలకు సంపూర్ణ మత స్వేచ్ఛ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే దళిత క్రైస్తవ శాంతి ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యునైటెడ్ పెద్దపెల్లి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ నాయకులు యు సుధాకర్, వాసాల డేవిడ్, కీర్తి కుమార్, అంకరి కుమార్, మహిపాల్, అశోక్ కుమార్, కె ఆర్ డిక్, ఎం జోసఫ్, అశోక్ కుమార్, ఫోక్ సింగర్ గొంగళ్ళ సునీల్, ఇంజం డేవిడ్, బీ షెడ్రక్, వి డ్యానియెల్ మోజెస్ తో పాటు పాస్టర్లు, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌లో పట్టపగలే దొంగతనం

**-మహిళా దొంగల ముఠా బీభత్సం...!**

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని ఇందిరా నగర్ (12వ వార్డు)లో పట్టపగలే జరిగిన దొంగతనం స్థానికులను తీవ్ర భయాందోళనకు గురి చేస్తోంది. పాత సామాను ఏరుకునే వేషంలో వచ్చిన ఐదుగురు మహిళలు, ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడి ఇంట్లోకి చొరబడి విలువైన వస్తువులను ఎత్తుకెళ్లారు. హుజురాబాద్‌కు చెందిన సూరంపల్లి శ్రీనివాస్ సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం జనాభా లెక్కల విధుల్లో భాగంగా ఆయన తన కుటుంబంతో కలిసి అక్కడే ఉంటున్నారు. సెలవు దినాల్లో మాత్రమే ఆయన హుజురాబాద్‌లోని తన సొంత ఇంటికి వస్తుంటారు. ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన దొంగలు ఈ ఘాతుకానికి ఒడిగట్టారు. శుక్రవారం మధ్యాహ్నం పాత ఇనుప సామాను సేకరించే వారిలా ఐదుగురు మహిళలు శ్రీనివాస్ ఇంటి వద్దకు వచ్చారు. వీరిలో ఇద్దరు బయట కాపలా కాయగా, మిగిలిన ముగ్గురు ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి చొరబడ్డారు. బీరువాలు తెరిచి వెతికినప్పటికీ నగదు, బంగారం దొరకలేదు. దీంతో సజ్జలపై దాచి ఉంచిన తన కూతురు వివాహం కోసం కొన్న రాగి, ఇత్తడి పాత్రలు, పూజా గదిలోని వెండి వస్తువులను



రెండు బస్తాల్లో నింపుకొని యథేచ్ఛగా వెళ్ళిపోయారు. ఈ దృశ్యాలన్నీ సమీపంలోని సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. సాయంత్రం ఇంటి తాళాలు పగులగొట్టి ఉండటాన్ని గమనించిన పొరుగువారు యజమానికి సమాచారం అందించారు. శనివారం ఉదయం బాధితుడు శ్రీనివాస్ వచ్చి చూడగా వస్తువులు మాయమైనట్లు గుర్తించారు. దొంగిలించిన వస్తువుల విలువ సు మారు రూ. 50,000 పైనే ఉంటుందని బాధి తులు వాపోతు న్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, బస్టాండ్ ప్రాంతాల్లో బైక్ దొంగతనాలు కూడా పెరిగిపోతున్నాయి. అపరిచిత వ్యక్తులు కాలనీల్లో తిరుగుతూ, అడ్డువచ్చిన కుక్కలను కొడుతూ భీభత్సం సృష్టిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు గస్తీ పెంచి, నిందితులను వెంటనే పట్టుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## మండలంలో విద్యా వారోత్సవాలు

**- మండల విద్యాధికారిణి కే. సరస్వతి**

**జూలపల్లి,ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం లోని ప్రభుత్వ అన్ని పాఠశాలల్లో పాఠశాల విద్యాశాఖ ఆదేశాల ప్రకారం ప్రజాపాలన ప్రగతి ప్రణాలిక లో భాగంగా మే 11 నుండి 17 వరకు ఎడ్యు కేషన్ వీక్ (విద్యా వారోత్స వాలు) ఘనంగా నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారిని కే.సరస్వతి తెలిపారు.విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీ యడానికి, పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములను ప్రోత్సహిం చడానికి ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆమె పేర్కొన్నారు.వారోత్స వాల వారీగా నిర్వహించే కార్యక్రమాలు వివరాలు: మే 11 (మొదటి రోజు): ఫౌండేషన్ డే, సమ్మర్ క్యాంపులు ఎంపిక చేసిన పీఎం ఎస్ హెచ్ ఆర్ ఐ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపుల ప్రారంభం.మే 12 (రెండవ రోజు): ఎస్ఎస్సి క్యాంపులు పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు.మే 13 (మూడవ రోజు): సర్పంచుల సదస్సు పాఠశాలల అభివృద్ధి పై స్థానిక సంస్థల ప్రతినిధులతో సమావేశం.మే 14 (నాల్గవ రోజు): ఆయకట్ట బడి బాట, పిటీఎం తల్లిదండ్రుల సమావేశాలు, కొత్త అడ్మిషన్ల నమోదు.మే 15 (ఐదవ రోజు): లైబ్రరీ డే లైబ్రరీస్: ది హార్ట్ ఆఫ్ నాలెడ్జ్ పేరుతో పుస్తక ప్రదర్శనలు,రీడింగ్ క్లబ్ల ఏర్పాటు.మే 16 (ఆరవ రోజు):ఆర్ట్స్, క్రాఫ్ట్స్ కల్చరల్ డే విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు,బొమ్మల తయారీ పోటీలు.మే 17 (ఏడవ రోజు): విద్యా విజయోత్సవం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,ఉత్తమ పాఠశాలలకు జిల్లా స్థాయిలో బహుమతుల ప్రధానోత్సవం.ఎంఈఓ జూలపల్లి 46 డాక్యుమెంటేషన్ వివరాలను ఎప్పటికప్పుడు మండల కార్యాలయానికి పంపాలని ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓ కె. సరస్వతి సూచించారు.ఈ విద్యా వారోత్సవాల్లో ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాకమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమ పశువుల రవాణా అడ్డుకున్న పోలీసులు

**-42 పశువుల స్వాధీనం - నలుగురిపై కేసులు**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



అక్రమంగా ఎద్దులు, ఆవులను తరలిస్తున్న కంటైనర్, ఐచర్ వ్యాన్‌ను సుల్తానాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనల్లో మొత్తం 42 పశువులను స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసులు నమోదు చేశారు.సీఐ రంజిత్‌రావు ఆధ్వర్యంలో ఎస్సైలు చంద్రకుమార్, అశోక్‌రెడ్డి సిబ్బందితో కలిసి దుబ్బపల్లి చెక్‌పోస్ట్ వద్ద శనివారం తెల్లవారుజామున వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ కంటైనర్‌లో 33 ఎద్దులను తరలిస్తుండగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలానికి చెందిన అబ్దుల్ ఖాన్, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ అలీపై కేసు నమోదు చేశారు.అదేవిధంగా ఉదయం 10.30 గంటల సమయంలో ఛత్తీస్‌గఢ్ నుంచి కర్ణాటకకు ఐచర్ వ్యాన్‌లో 9 ఆవులను అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనలో కర్ణాటకకు చెందిన సయ్యద్ షాబాద్, సయ్యద్ మొయినుద్దీన్‌లపై కేసులు నమోదు చేశారు.స్వాధీనం చేసుకున్న పశువులను సమీప గోశాలలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పశువులను అక్రమంగా లేదా పరిమితికి మించి తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ రంజిత్‌రావు హెచ్చరించారు.

## అనుమానాస్పద స్థితిలో జాతీయ పక్షి నెమలి మృతి

**ఫారెస్ట్ అధికారుల స్వాధీనం**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**మండల కేంద్రంలో జాతీయ పక్షి నెమలి అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. శనివారం ఉదయం పట్టణంలోని పాత సినిమా హాల్ సమీపంలోని వారాహి రెస్టారెంట్ పక్కన ఉన్న ఓ ఇంటి ఆవరణలో నెమలి మృతి చెందిన స్థితిలో కనిపించింది.



ఇంటి యజమాని అంజయ్య గమనించి స్థానికులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే పెద్దపల్లి ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా, అక్కడికి చేరుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రామ్మూర్తి మృతి చెందిన నెమలిని స్వాధీనం చేసుకుని పెద్దపల్లికి తరలించారు.వేసవి తీవ్రత కారణంగా నీటి కోసం లేదా ఆశ్రయం కోసం నెమలి ఇళ్లలోకి వచ్చి మృతి చెందిందా..? లేక ఎవరైనా చంపి అక్కడ పడేసారా..? అనే అనుమానాలు వ్యక్తమవు తు న్నాయి. జాతీయ పక్షి మృతిపై సమగ్ర విచారణ చేపట్టి నిజానిజాలు వెలికితీయాలని స్థానికులు కోరుతున్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి

**ప్రభాత వార్త కోనరావుపేట**



కొనరావుపేట మండల కేంద్రంలో ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ బారినపడి ఓ మహిళ మృతి చెందిన ఘటన విషాదాన్ని నింపింది. గ్రామస్థుల వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన కోలకాని బుధవ్వ (68) అనే మహిళ తీవ్ర ఎండలో పనులకు వెళ్లగా అస్వస్థతకు గురైంది. కుటుంబ సభ్యులు చికిత్స చేయించగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతురాలికి కుమారుడు నాగరాజు కుమార్తె ఉన్నారు అధికారులు ప్రజలు అవసరం లేకుండా ఎండలో తిరగవద్దని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

**కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా దుకాణాలు, కూరగాయ దుకాణాలు, టిఫిన్ సెంటర్లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీన పరుచుకొని రూ.10వేల 200 జరిమానాలు విధించడంతో పాటూ బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చెయ్యని దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు లేనిచో ఎస్డబ్ల్యూఎం 2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ , ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, జవాన్లు విష్ణు వర్ధన్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గమ్మ గుడివద్ద పనిచేయని బోరు ఇబ్బందులు పడుతున్న భక్తులు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని కొండాపూర్, రంగాపూర్ సరిహద్దులో కొంగు బంగారంగా కొలిచే దుర్గమ్మ గుడివద్ద బోరింగ్ పనిచేయకపోవడంతో గత 20 రోజులుగా భక్తులు ఇబ్బంది పడుతున్నారు . మొక్కులు చెల్లించుకొనే భక్తులకు నీటి సౌకర్యం లేకపోవడం, వేసవి సెలవులు రావడంతో కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకునే వారికి అసౌకర్యంగా మారింది. ముందే మండు వేసవి కావడం తో కనీసం మొక్కులు చెల్లించు కునేదెందుకు వచ్చిన భక్తులకు ఇబ్బంది కలుగకుండా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రిపేరు చేయించాలని భక్తులు కోరుతున్నారు.

## నీలంపల్లిలో భక్తిశ్రద్ధల మధ్య శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణోత్సవం

**స్వామివారి ఆశీస్సులతో నూతన దంపతులకు ఆశీర్వచనాలు అందించిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి**

పలిమెల,మే09,ప్రభాతవార్త:

మండలంలోని నీలంపల్లి గ్రామంలో శ్రీ లక్షీ ్మ నరసింహస్వామి కల్యాణోత్సవం భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులను ఆకట్టుకుంది.అనంతరం స్వామివారి సన్నిధిలో వివాహ బంధంతో ఒక్కటైన నూతన వధూవరులను జవ్వాజి తిరుపతి ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో కొనసాగాలని ఆకాంక్షి ంచారు. గ్రామాభివృద్ధి, ధార్మిక కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ అవసరమని ఆయన పేర్కొన్నారు.అయన వెంట నీలంపల్లి సర్పంచ్ పీర్ల రుకున సమ్మయ్య, యువ నాయకులు రామకృష్ణ, మాజీ సర్పంచ్ నరేష్, జాతర కమిటీ ఉపాధ్యక్షుడు నర్సింలు, భద్రయ్య, కిష్టాబాయి సత్యనారాయణ, లింగబాబు, శోభన్ బాబు తదితరులు ఉన్నారు.

## భద్రతలో పోరుమల్ల ముందడుగు సీసీ కెమెరాలు ప్రారంభించిన డిఎస్పి రాములు

మేడిపల్లి, ప్రభాతవార్త :



కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మేడిపల్లి పోలీస్ ఆధ్వర్యంలో మండలంలోని పోరుమల్ల గ్రామంలో శనివారం కోరుట్ల సిఐ లక్షీ ్మనారాయణ సమక్షంలో మెట్పల్లి డిఎస్పి రాములు 16 సీసీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాల విశిష్టతను గుర్తించి పోరుమల్ల గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. పోరుమల్ల ను ఆదర్శంగా



తీసుకొని మండలంలోని అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన దమ్మన్నపేట గ్రామానికి చెందిన షేర్ నగేష్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించి, పోలీసు వారికి సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారి వివరాలను స్థానిక పోలీసు వారికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి, పోరుమల్ల సర్పంచ్ అంజన్న, ఉప సర్పంచ్ ప్రణయ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, బద్దం రాజేందర్ రెడ్డి, జలందర్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోరుట్లలో గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టుకిలో గంజాయి స్వాధీనం

కోరుట్ల, ప్రభాతవార్త :

గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు నిందితులను కోరుట్ల పోలీసులు శనివారం అరెస్టు చూపారు. ఈ సందర్భంగా శనివారం పట్టణ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నిందితుల అరెస్టు చూపిన మెట్పల్లి డీఎస్పీ రాములు కేసు వివరాలు వెల్లడించారు. పట్టణానికి చెందిన మహ్మద్ యాసిన్ నూమన్, కొత్తూరి సిద్దార్థ అనే ఇద్దరు వ్యక్తులు గత కొద్ది కాలంగా మహరాష్ట్రలోని నాందేడ్కు చెందిన షేక్ ముజాహిద్ వద్ద నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన గంజాయిని కోరుట్ల, పరిసర గ్రామాలకు చెందిన యువతకు ఎక్కువ ధరకు విక్రయిస్తూ వచ్చిన సొమ్ముతో జల్సాలకు అలవాటు పడ్డారు. శనివారం నాందేడ్ నుంచి గంజాయి తరలిస్తున్నారన్న సమాచారంతో ఎస్ఐ చిరంజీవి, పోలీసులు పట్టణ శివారులోని వెటర్నరీ కళాశాల సమీపంలో జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో కారులో గంజాయి తరలిస్తుండగా యాసిన్ నూమన్, సిద్దార్థ పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి కిలో గంజాయితో పాటూ సెల్ఫోన్, కారును స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు పేర్కొన్నారు. మరో నిందితుడు ముజాహిద్ పరారీలో ఉన్నాడని, త్వరలో పట్టుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సీఐ లక్షీ ్మనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






## భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు

**కమలాపూర్, గూడూరుల్లో ఘనంగా శోభాయాత్రలు**

కమలాపూర్: ప్రభాత వార్త.



హనుమాన్ జయంతి పురస్కరించుకుని కమలాపూర్ మండల వ్యాప్తంగా భక్తి శోభ వెల్లివిరిసింది. కమలాపూర్ మండలంలోని కమలాపూర్, గూడూరు గ్రామాల్లో హనుమాన్ శోభాయాత్రలు అత్యంత వైభవంగా జరిగాయి. కమలాపూర్ లో భక్తి పారవశ్యం కమలాపూర్ మండల కేంద్రంలోని తీగల బావి కుటీరం హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కమలాపూర్ గ్రామంలోని పనుగట్ల నుంచి తీగల బావి కుటీరం వరకు కాషాయ వస్త్రాలు ధరించిన దీక్షపరులు "జై శ్రీరామ్" నామస్మరణతో, డీజే సౌండ్స్ మోతల మధ్య భజనలు, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా కదిలారు. భక్తుల నినాదాలు, బాణసంచా వెలుగులతో కమలాపూర్ వీధులు భక్తి పారవశ్యంలో మునిగితేలాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పబ్బు సతీష్, వార్డు సభ్యులు, బీజేపీ నాయకులు తుమ్మ శోభన్ బాబు, బండి కళాందర్ తదితరులు పాల్గొని హనుమాన్ స్వామి ఆశీస్సులు అందుకున్నారు. గూడూరులో అంగరంగ వైభవం అదే ఉత్సాహం గూడూరు గ్రామంలోనూ కనిపించింది. గూడూరులో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్రలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి వీధి గుండా శోభాయాత్ర కొనసాగింది. మార్గమధ్యంలో భక్తులు కొబ్బరికాయలు కొట్టి, మంగళ హారతులతో శ్రీ అభయాంజనేయ స్వామిని ఘనంగా స్వాగతించారు. "జై హనుమాన్" నినాదాలతో గ్రామం మారుమోగింది. భక్తుల భక్తి ప్రపత్తుల మధ్య శ్రీ అభయాంజనేయ స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. రెండు గ్రామాల్లోనూ భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం విశేషం. హనుమాన్ ఆశీస్సులతో గ్రామాలు సుభిక్షంగా, సుఖశాంతులతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.

## రైతులకు మిల్లర్లు సహకరించాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

చిట్యాల, మే 9 ప్రభాతవార్త:



రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను నిల్వ చేసేందుకు కాటన్ మిల్లర్లు సహకరించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. టేకుమట్ల, మొగులపల్లి మండలాలు పర్యటనల అనంతరం ఎమ్మెల్యే చిట్యాల మీదుగా వెళుతున్నారు. మండల కేంద్రంలోని మృగన్ కాటన్ ఇండస్ట్రీ వద్ద వారిగా ట్రాక్టర్లు ఆగి ఉండడాన్ని ఎమ్మెల్యే గమనించారు. ఇండస్ట్రీలోకి వెళ్లి పరిశీలించారు. కాటన్ కొనుగోళ్లు ముగిసినందున రైతులు ఉత్పత్తి చేసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను నిల్వ చేసేందుకు రైతులకు అవకాశం ఇవ్వాలని మిల్లర్లను కోరారు. గత రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న అకాల వర్షం నేపథ్యంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా. మిల్లర్లు సహకరించాలని మృన్ కాటన్ ఇండస్ట్రీ యజమానితో చరవాణి ద్వారా కోరారు. ఎమ్మెల్యే తమ గోడును ప్రత్యక్షంగా వీక్షి ంచి , తమకు సహకరించిన ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, మునిసిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, తదితరులు ఉన్నారు.

# విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి

## -సీఎస్ రామకృష్ణారావు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి: మే 09, ప్రభాతవార్త:**

"ప్రజాపాలనప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే విద్యాశాఖ వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్ నుంచి సీఎస్ రామకృష్ణారావు 99 రోజుల ప్రత్యేక ప్రణాళిక, విద్యా వారోత్సవాలు, వరి ధాన్యం కొనుగోలు, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్, ఫార్మర్ రిజిస్ట్రీ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీసీ అనంతరం నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ, విద్యా వారోత్సవాలను ఏడు రోజుల పాటు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల్లో నూతన పనులకు శంకుస్థాపనలు, ఎస్ఎస్సీలో ఫెయిలైన విద్యార్థుల కోసం ప్రత్యేక విద్యా శిబిరాలు, వర్క్‌షాప్‌లు, జయశంకర్ బడిబాట కార్యక్రమం, పోషకుల సమావేశాలు, విద్యా వేడుకలు చేపట్టనున్నట్లు వివరించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రీని త్వరితగతిన పూర్తి చేయాలని, జనగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్‌ను వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. వరి ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలని, వర్షాలకు ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. గన్నీ సంచులు, లారీలు, హమాలీలను తగినంతగా అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, డీఆర్డీవో విజయలక్ష్మి ్మ, డీఈఓ భోజన్న, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, పౌరసరఫరాల అధికారులు రాజేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మాజీ జెడ్పిటిసి గంట రాములు

**ఓదెల,ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలో ఐకెపి సొసైటీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అలాగే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సందర్శించిన తాజా మాజీ ఓదెల జడ్పిటిసి గంట రాములు యాదవ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏ గ్రేడ్ సంబంధించిన రకాలను కూడా బి గ్రేడ్ లో పంపుచున్నారు అలాగే 40 కేజీల 650 గ్రాములు వేయాల్సిన తూకం 41 కేజీ 200 గ్రాములు తూకం వేస్తున్నారు దీని వలన రైతులు క్వింటాల్కి దాదాపు 50 రూపాయల వరకు నష్టపోతున్నారు అలాగే మక్కలు కొనుగోలు కేంద్రాలలో ఎకరాకి 25 క్వింటళ్ల పరిమితి ఎత్తివేసి 35 క్వింటాల్ వరకు చేసుకుంటూ ధాన్య మాదిరిగానే కౌలు రైతు ఇచ్చుకుంటూ వేలిముద్ర లేకుండా ఓటీపీ ద్వారా కొనుగోలు చేయాలని,అలాగే లారీల పేరుతో బస్తాకు అదనంగా 5 రూపాయలు వసూలు చేస్తున్నారని దానిని అరికట్టాలని సంబంధిత అధికారులను కోరారు అలాగే ఎల్లినినో తోటి వర్షాలు వచ్చే ప్రమాదం ఉన్నందున తొందరగా తూకం వేసి రవాణా చేయాలని డిమాండ్ చేస్తూ లేని పక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏఎంసీ మాజీ మార్కెట్ డైరెక్టర్ బోడకుంట నరేష్ గోపరపల్లి సర్పంచ్ రవీందర్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలోజు రమేష్ రైతు సమన్వయ సమితి కన్వీనర్ బోడకుంట మహేందర్ మాజీ ఉప సర్పంచ్ తీర్థాల కుమార్ గ్రాచర్ల కుమార్ సూత్రాల శ్రావణ్ గడ్డం శ్యామ్ బిఆర్ఎస్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలి

## -కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, మే 9, ప్రభాతవార్త:**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మంచిర్యాల నియోజకవర్గ స్థాయి సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రాములు, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య లతో కలిసి వ్యవసాయ శాఖ అధికారులు, తహసిల్దారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్, లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ఐ కె పి సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు, తరలింపు, లారీలు, హమాలీ ఇతర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ స్వయం సహాయక సంఘాలకు ఇవ్వడం జరిగిందని, ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతుల వద్ద గల ధాన్యంను నిబంధనల ప్రకారం పరిశీలించి నాణ్యత, తేమ శాతం, రైతులకు టోకెన్ అందించాలని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలించి కొనుగోలు ప్రక్రియ అనంతరం గోదాములకు, రైస్ మిల్లులకు తరలింపు ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని, జిల్లాలో చేపట్టిన వారి ధాన్యం సాగులో దాదాపు 65 శాతం మంచిర్యాల నియోజకవర్గంలో జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 12 రైస్ మిల్లులు పని చేస్తున్నా యని, కొనుగోలు కేంద్రాల నుండి కేటా యించిన ప్రకారం వచ్చిన లారీలను రోజుకు కనీసం 10 లారీలకు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో దాన్యం నిల్వ చేసేందుకు 6 గోదాములు అందుబాటులో



ఉన్నాయని, జైపూర్ లోని సుముఖ గోదాములో 35వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో 11 మెట్రిక్ టన్నుల నుండి 12 మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని, ఇప్పటి వరకు 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల చివరి వరకు వీలైనంత ధాన్యం కొనుగోలు చేయాలని, 80 శాతం దాన్యం కొనుగోలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. .మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ మంచిర్యాల నియోజకవర్గ పరిధిలోని దండేపల్లి, లక్షెట్టిపేట, హాజీపూర్ మండలాల పరిధిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. దండేపల్లి లో దాదాపు 40 వేల ఎకరాలు, లక్షెట్టిపేట మండలంలో దాదాపు 28 వేల ఎకరాలు, హాజీపూర్ లో 6 వేల ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, ఈ ప్రకారంగా వచ్చే ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని, లారీలు, హమాలీల లభ్యత పరిశీలించుకుని అవసరం మేరకు సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటే

## కక్ష సాధింపుల కోసమే ముందస్తు అరెస్టులు

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివిఆర్



**మానకొండూర్, ప్రభాతవార్త :**

బిజెపి, కాంగ్రెస్ పార్టీలు రెండు ఒక్కటే అని, బిఆర్ఎస్ పార్టీని అణిచివేయాలని ఉద్దేశంతోనే రాజకీయ కక్ష సాధింపుల కోసం బిఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్టు చేయడం పట్ల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృ ష్ణారావు మండిపడ్డారు. శనివారం తెల్లవారుజామునే మానకొండూరు మండల కేంద్రంలో ని తన నివాసంలో జీవి రామకృష్ణారావును స్థానిక పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను ముందస్తుగా అర్ధరాత్రి నుండే అక్రమంగా పోలీసులు అదుపులోకి తీసుకోవడం ఆ ప్రజాస్వామ్యక చర్య అని జీవి రామకృష్ణారావు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే ప్రతిపక్ష స్వరాలను అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం కక్ష రాజకీయాలకు ముగింపు పలికి అక్రమంగా అరెస్ట్ చేసిన కార్యకర్తలను నేతలను తక్షణమే విడుదల చేయాలని జివిఆర్ డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో శ్రీనివాస్ నగర్ గ్రామ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు ఉన్నారు.

# ఇంట్లో పనిచేసే వ్యక్తుల వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలి



## -ఎస్పీ నితికా పంత్

**ఆసిఫాబాద్, మే 9, ప్రభాతవార్త :**

కుమురం భీం జిల్లా వ్యాప్తంగా ఇంట్లో పనిచేసే వ్యక్తుల వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలని జిల్లా ఎస్పీ నితికా పంత్ శనివారం సూచించారు. ఇంటి యజమానులు తమ ఇళ్లలో పనిచేసే వంట మనుషులు, సెక్యూరిటీ గార్డులు, డ్రైవర్లు, సహాయకుల వివరాలను తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలన్నారు.అనుమానస్పద ఘటనలు, భద్రతా సమస్యలు తలెత్తకుండా ముందస్తు సమాచారమని వెల్లడించారు.అదేవిధంగా తమ ఇళ్లలో, భవనాలలో అద్దెకు గదులు ఇచ్చే యజమానులు కూడా అద్దెదారుల పూర్తి వివరాలను ముందస్తుగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు తెలియజేసి, పోలీసుల ద్వారా వెరిఫికేషన్ చేయించుకోవాలని ఎస్పీ సూచించారు. పని కోసం నియమించుకున్న వ్యక్తుల ఆధార్ కార్డు, ప్రస్తుత నివాస చిరునామా, ఫోటో, మొబైల్ నంబర్ మరియు ఇతర వ్యక్తిగత వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయడం ద్వారా యజమానులు భద్రతాపరమైన సమస్యల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. ముఖ్యంగా నేపాల్‌కు చెందిన వ్యక్తులను ఉద్యోగాల్లో నియమించుకునే సందర్భాల్లో పూర్తి ధృవీకరణ అనంతరమే పనిలోకి తీసుకోవాలని, వారి వివరాలను తప్పనిసరిగా పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయించాలని సూచించారు. జిల్లా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష ్యంగా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# తండ్రి చితికి నిప్పంటించిన తనయ

**ప్రభాత వార్త కోనరావుపేట**



కనీ పెంచిన తండ్రి మృతి చెందగా కుమారులు లేకపోవడంతో కూతురే తండ్రికి అంత్యక్రియలు నిర్వహించింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. కోనరావుపేట మండల కేంద్రానికి చెందిన న్యాలకంటి శంకర్ (60) గతంలో సుతారి కార్మికునిగా పనిచేశాడు. గత కొంతకాలంగా ఆరోగ్యం బాగాలేకపోవడంతో హైదరాబాద్ లో కూతురు వద్ద ఉంటూ అక్కడే చికిత్స పొందుతున్నాడు. శనివారం తెల్లవారుజామున హైదరాబాద్ లో గుండెపోటుకు గురై మృతి చెందాడు. మృతదేహాన్ని సొంత గ్రామమైన కోనరావుపేటకు తరలించారు. కుమారులు లేకపోవడంతో చిన్న కూతురు విహాన తండ్రికి అంత్యక్రియలునిర్వహించింది.



# బండపల్లిలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**చందుర్తి / ప్రభాతవార్త :**

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణానికి శనివారం గ్రామ సర్పంచి కటకం మల్లేశం భూమి పూజ



చేశారు, గ్రామంలో పురాతన ఆలయం ఉండగా నూతన ఆలయ నిర్మాణానికి స్థానిక కురుమ సంఘం వారు శ్రీకారం చుట్టారు, ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి, తిపిరెడ్డి మనోహర్ రెడ్డి, ఎండి అజీవ్, శ్రీకృష్ణ కుర్మ, యాదవ సంఘం సభ్యులు మల్లేశం,మ్యాకల రాజు, హన్మంత్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి.**





మెట్‌పల్లి,ప్రభాతావార్త: రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,రైతు డిక్లరేషన్ పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు సరికాదని బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,మాజీ ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి అన్నారు. మెటుపల్లి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లతో కలిసి జీవన్ రెడ్డి శనివారం సందర్శించారు. ఈసందర్భంగా మార్కెట్ యార్డులో పేరుకుపోయిన మక్కలు,వడ్లను వారు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల దాన్యానికి అసలు మద్దతు ధర ఇవ్వకుండా,సంచికి 3కిలోలు తరుగు పేరిట తీస్తూ,బోనస్ ధరలు,రైతు బందు పెంచి ఇస్తామని చెప్పి..చెల్లించకుండా రైతులను నష్టానికి,మోసానికి గురి చేస్తున్నారని పేర్కొన్నారు.కాగా ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మార్కెట్ యార్డులో వరి ధాన్యం,మక్కలు తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా..జీవన్ రెడ్డి అడిషనల్ కలెక్టర్ తో ఫోన్‌లో మాట్లాడి వెంటనే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని, తడిసిన ధాన్యాన్ని ప్రత్యేకంగా పరిశీలించి రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే మార్కెట్ యార్డులో టార్పాలిన్ల సౌకర్యం పెంచి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఇకనైనా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేసి వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బంగారుకాళ్ళ కిశోర్, పీసు తిరుపతి రెడ్డి,మొరపు తేజ, ఎనగందుల శ్రీనివాస్ గౌడ్,గడ్డం రాజారెడ్డి, వొజ్జల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

**పదవ తరగతిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సన్మానం**

**సర్పంచ్ గూడూరు తిరుపతి.**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య,సౌకర్యాలు కల్పించబడ్డాయని సర్పంచ్ గూడూరు తిరుపతి అన్నారు.మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి లో ఉత్తమ ప్రతిభ కనబరచి 500 కు పైగా మార్కులు సాధించిన 18 మంది విద్యార్థులను గ్రామ పంచాయితీ,సర్పంచ్,వార్డ్ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం అభినందన సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ గూడూరు తిరుపతి మాట్లాడుతూ..జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి,18 మంది విద్యార్థులు 500 కు పైగామార్కులు సాధించడం, 563 మార్కులతో మండల స్థాయి లో రెండవ స్థానం సాధించడం గ్రామానికి గర్వకారణం అని,ఇందుకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇక ముందు కూడ ఉన్నత స్థానంలో రాణించాలని ఆకాక్షించారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ రాజశేఖరరెడ్డి,పంచాయతీ కార్యనిర్వాహనాధికారి నారాయణ, గ్రామ పాలనాధికారి నాగరాణి, రాజేశం,వార్డు సభ్యులు హరీష్, రాజారెడ్డి, రాజు, భూమేష్, ఉపాధ్యాయులు రవీందర్,జగదీశ్వర్, కొమురయ్య, కవిత, సరస్వతి,తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లిలో నూతన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:**



మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయం ఈశాన్య గేటు వద్ద మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.1.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగారావు , మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి తో కలిసి శనివారం కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో మెట్‌పల్లి పట్టణంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. పట్టణ ప్రజల సహకారం, 26 వార్డుల కౌన్సిలర్ల సమిష్టి కృషితో ప్రతి వార్డులో అభివృద్ధి పనులు కొనసాగిస్తామన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో మరిన్ని నిధులు తీసుకువచ్చి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ పట్టణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, డ్రైనేజీలు, పారిశుధ్య పనులను దశలవారీగా చేపడుతున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, కాజా అజీముద్దీన్, పందిరి రమేష్, గుడికందుల అజయ్, రెబ్బాస్ మహేష్ యాదవ్, నునుగొండ నరేష్, నాయకులు అరిగెల రాకేష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, పూదారి సుధాకర్ గౌడ్, అరిసెల మురళి, జావిద్, జక్కం బాబు, కో ఆప్షన్ రైస్ ఉద్దీన్, డీఈ నాగేశ్వరరావు, సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ముజీబ్, రాజశేఖర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కొడుకుపై పోక్సో కేసు నమోదు చేయాలి

**-- తక్షణమే అరెస్టు చేయాలి**

**-- బిఆర్ఎస్ రాష్ట్రనేత ఆకినపల్లి శిరీష డిమాండ్**



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్‌పై నమోదైన కేసులు, ఆయన చేసిన ఫిర్యాదు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ అయింది. ఈ వ్యవహారంపై బిఆర్ఎస్ రాష్ట్రనేత అకినపల్లి శిరీష స్పందిస్తూ తీవ్ర విమర్శలు చేశారు. బండి సంజయ్‌ను వెంటనే కేంద్ర మంత్రి పదవి నుండి తొలగించాలని, భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలని అకినపల్లి శిరీష డిమాండ్ చేశారు. భగీరథ్‌పై పెట్టిన కేసులు (బిఎన్ఎస్ఎస్ 74, 75, పోక్సో సెక్షన్లు 11, 12) తక్కువ తీవ్రత కలిగినవని, ఇవి స్టేషన్ బెయిల్ వచ్చే అవకాశం ఉన్న సెక్షన్లని ఆమె ఆరోపించారు. కేవలం 23 ఏళ్ల శిక్ష పడేలా బలహీనమైన కేసులు పెట్టడంపై ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోవైపు, ఈ వ్యవహారంపై బండి భగీరథ్ కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎదురు ఫిర్యాదు చేశారు. కొంపల్లికి చెందిన ఒక కుటుంబం తనను రూ. 5 కోట్లు ఇవ్వాలని బ్లాక్ మెయిల్ చేస్తోందని ఆయన పేర్కొన్నారు. స్నేహితుల ద్వారా పరిచయమైన ఒక యువతితో కలిసి ఆలయాలకు, పార్టీలకు వెళ్లానని, అయితే తమ మధ్య జరిగిన సంభాషణలు, వీడియోలను అడ్డం పెట్టుకుని ఇప్పుడు వేధిస్తున్నారని తెలిపారు. సదరు యువతిని పెళ్లి చేసుకోవాలని లేదంటే భారీ మొత్తం ఇవ్వాలని సదరు కుటుంబం ఒత్తిడి తెస్తోందని, ఇప్పటికే తాను రూ. 50 వేలు చెల్లించానని భగీరథ్ తన ఫిర్యాదులో వెల్లడించారు.

## రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగారావుకు ఘన సన్మానం

**మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :** మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగారావు కి శనివారం ఘన సన్మానం చేశారు. రాష్ట్ర వెల్మ కార్పొరేషన్ చైర్మన్ హోదాలో మొదటిసారిగా మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ కలిసి జువ్వాడి నర్సింగారావుకి శాలువాతో సన్మానించి పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు స్వీకరించడం కోరుట్ల నియోజకవర్గానికి గర్వకారణమని వారు పేర్కొన్నారు. అనంతరం జువ్వాడి నర్సింగారావు మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ వెల్మ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, బత్తుల నరేష్, కాజా అజీముద్దీన్, పందిరి రమేష్, గుడికందుల అజయ్, రెబ్బాస్ మహేష్ యాదవ్, నునుగొండ నరేష్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు, అరిగెల రాకేష్, పూదారి సుధాకర్ గౌడ్, అరిసెల మురళి, జావిద్, జక్కం బాబు, రైస్ ఉద్దీన్ పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయం

**బిఆర్ఎస్ లో చేరిన యువకులు.**

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు.**



**మెట్‌పల్లి, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ పార్టీ ధ్యేయమని,గత పదేళ్ల బిఆర్ఎస్ పాలన పట్ల ప్రజలు సుమ్ముఖగా ఉన్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ల ఆధ్వర్యంలో మండలంలోని బండలింగపూర్ గ్రామానికి చెందిన 30 మంది యువకులు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా..వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ..తెలంగాణ లో గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని,అలాగే యువత పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు మురళి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

# ఇల్లంతకుంట కాంగ్రెస్‌లో ముసలం

**కష్ట కాలములో జెండా మోసిన కార్యకర్తకు గుర్తింపు లేదు కొత్తగా వచ్చిన వారికి రెడ్ కార్పెట్ త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామంటున్నా అసంతృప్తి నాయకులు**

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండల కాంగ్రెస్ వర్గాల్లో నెలకొన్న గ్రూప్ రాజకీయాలు శనివారం జరిగిన ఒక వర్గం రహస్య బేటీ సోషల్ మీడియాలో వచ్చిన వార్తల వల్ల బహిర్గత మైనట్లు పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఆ సీనియర్ నేతల రహస్య భేటీ ఎక్కడి వరకు వెళ్తుందోనన్న ఉత్కంట కాంగ్రెస్ పార్టీలో మొదలైంది.జెండా మోసిన వాళ్లు జీరోలు జంపింగ్ జపాంగ్‌లు హీరోలా అంటూ రహస్య బేటీలో పలువురు సీనియర్ నాయకులు ఆగ్రహానికి గురయ్యారని సమాచారం.ఇల్లంతకుంట మండలంలోని ఓ గ్రామంలో అత్యంత రహస్యంగా ఏర్పాటు చేసిన సమావేశం వేనోళ్ల బయట పడింది.కష్ట కాలములో పార్టీ జెండా మోసి, కేసులకు కూడా వెనుకాడ కుండా అప్పటి ప్రభుత్వానికి ఎదురు నిలిచిన నాయకులను వదిలి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వం ఏర్పడిన తద్వారా పార్టీ తీర్థం పుచ్చుకున్న వారికి రెడ్ కార్పెట్ వేయడం ఎంత వరకు సమంజసం అని సమావేశములో చర్చించినట్లు వినికిడి.కష్టకాలంలో పార్టీని కాపాడింది మేమే అంటూ పలువురు నేతలు నిలదీసినట్లు సమాచారం.అయితే రహస్య సమావేశములో పదవులు అలంకరిస్తున్న వారు కూడా ఉండటం విశేషం. వారు కూడా పార్టీని వీడే అవకాశం నెలకొంది.ఇదే పరిస్థితి కొనసాగితే రహస్య భేటీలో పాల్గొన్న అసంతృప్తి నాయకులు భవిష్యత్ కార్యాచరణ ప్రకటించే పరిస్థితి ఉంటుందనే చర్చ జరిగినట్లు సమాచారం.ఈ రహస్య భేటీతో ఇల్లంతకుంట కాంగ్రెస్‌లోఅంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమైనట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇప్పటికైనా పార్టీ జెండా మోసిన వారికి ఎమ్మెల్యే ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు రాజకీయ నాయకులు సూచిస్తున్నారు.

## గ్రామాల్లో కానరాని జీపీఓ లు

**సర్టిఫికెట్ సంతకాల కోసం చక్కర్లు కొడుతున్న గ్రామీణులు**

**మండలములో ఎంత వెతికినా దొరకని గ్రామ పాలన అధికారులు**

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**




నాటి విఆర్ఓ(జులివీ) లే నేటి జిపిఓ(బిశివీ)లు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారం కోసం వీఆర్వో ల స్థానములో జిపిఓలను నియమించింది.గ్రామాల్లో విధులు నిర్వహించాల్సి న జిపిఓ అధికారులు మండలములో ఎక్కడ కానరాక పోవడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో వుండి భూ సమస్యల పరిష్కారం, కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలపైన సంతకాలు పెట్టి సమస్య పరిష్కరించే గ్రామ పాలన అధికారులు మండల తహసిల్దార్ కార్యాలయంలో కానరాక పోవడం పట్ల గ్రామస్తులు పలు కోణాల్లో ఆలోచిస్తున్నారు.కుల,ఆ దాయ ధ్రువీకరణ పత్రాల కోసం తహశీల్దార్ కార్యాలయనికి ఎండలో వెళ్లిన అక్కడ జిపిఓలు లేకపోవడం వలన గ్రామీణులకు అధికారులు చుక్కలు,చూపెడుతున్నారనిగ్రామస్తులు ఆరోపిస్తున్నారు.గ్రామ పాలన అధికారులు విధుల్లోకి వస్తున్నారా? లేరా వారి ఫోన్ నెంబర్ ల సమాచారం క్షేత్రస్థాయిలో ఎవరికి తెలియవని మండలములో గుస గుసలు వినిపిస్తున్నాయి

## సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకం

**జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్**



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

: సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలకమని, దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జనగణన ప్రక్రియలో అందరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి జనగణనకు ఏర్పాటు చేసిన వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ కూడలి నుండి బతుకమ్మ ఘాట్ వరకు నిర్వహించిన 2కె వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత భారతదేశంలో జనగణన చేయడం జరుగుతుందని, మన తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత ఇది మొదటి జనగణన అని, మొదటి సారి డిజిటల్ విధానంలో ఈ జనగణన నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. స్వీయగణన అనే విధానం తొలిసారి ప్రవేశపెట్టి జనగణన ప్రక్రియలో నూతన అధ్యాయానికి నాంది పలకడం జరిగిందని పేర్కొన్నారు. మీ కుటుంబ వివరాలను స్వయంగా మీరే నమోదు చేసుకునే చేసుకునే అవకాశం స్వీయ గణన ద్వారా కల్పించారని, ఇందులో 34 ప్రశ్నలు ఉన్నాయని, కేవలం ఐదు నిమిషాల్లో స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. స్వీయ గణన కోసం వెబ్ సైట్ లో మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అయ్యి ప్రక్రియ పూర్తి చేయాలని కోరారు. స్వీయగణన చేయడానికి రేపే (ఆదివారం) తుది గడువు అని, స్వీయ గణనలో పాల్గొని వివరాలను స్వయంగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. సోమవారం నుండి జనగణన ఎన్యూమరేటర్లు ఇంటింటికీ తిరిగి వివరాలను సేకరించడం జరుగుతుందని అన్నారు. జనగణన పేరుతో ఎవరైనా అనుమానిత వ్యక్తులు మీ ఇంటికి వచ్చి వివరాలు అడిగే అవకాశం ఉంటుందని, అలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని అన్నారు. జనగణనలో పాల్గొనే సిబ్బందికి జారీ చేసిన గుర్తింపు కార్డుల మీద క్యూ ఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేస్తే అధికారిక వెబ్ సైట్ లో పొంది ఉంచిన వారి పూర్తి వివరాలు వస్తాయని, ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.జనగణన ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, జనగణనలో భాగస్వామ్యులు అయ్యే బాధ్యత ప్రతీ ఒక్కరికీ ఉంటుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసా చారి, మున్సిపల్ కమీషనర్ ఖదీర్ పాషా, జిల్లా అధికారులు అఫ్జల్ బేగం, సౌజన్య, లక్ష్మీరాజం, స్వప్న, తహసీల్దార్ జయంత్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, ఎస్ ఓ సంపత్, జనగణన సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు

## ఆర్‌ఎఫ్‌సీఎల్ గేటు వద్ద కార్మికుల ఆందోళన

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మిక అసంతృప్తి మరోసారి వెలుగులోకి వచ్చింది. రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సీఎల్) ప్రధాన గేటు ముందు గత రెండు రోజులుగా కొనసాగుతున్న కాంట్రాక్టు కార్మికుల నిరసనలకు ఏఐటీయూసీ మద్దతు ప్రకటించడంతో ఆందోళన మరింత ఉధృతమైంది.అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సంఘీభావ కార్యక్రమంలో నాయకులు కార్మికుల డిమాండ్లకు బహిరంగ మద్దతు తెలిపారు.“పని భద్రత కల్పించాలి.. స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలి” అంటూ యాజమాన్యాన్ని హెచ్చరించారు. అలాంటి సంస్థలో స్థానిక యువతను పక్కనబెట్టి వలస కార్మికులతో వ్యవస్థ నడపడం అన్యాయమని మండిపడ్డారు.“స్థానికుల హక్కులను కాలరాస్తూ నాన్‌లోకల్ కాంట్రాక్టర్లు, అధికారులు వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోం” అని వారు స్పష్టం చేశారు. వెంటనే వలస కార్మికులను తొలగించి స్థానిక నిరుద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఇటీవల తొలగించిన ఏడుగురు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్మిక సంక్షేమ అంశాలపై కూడా నాయకులు పలు డిమాండ్లు ముందుంచారు కార్మికులకు పోరాట పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర సమితి నాయకులు కలికోట సతీష్ కుమార్, మామిడిపల్లి శ్రీనివాస్, షేక్ మసూద్, గౌరీశ్రీ, బొగే వందన, పిట్టల అమూల్య, సకటం రమ్యశ్రీ తదితరులు పాల్గొని కార్మికులకు సంఘీభావం తెలిపారు.రామగుండం పారిశ్రామిక వర్గాల్లో ఈ ఆందోళన ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. స్థానిక ఉపాధి, కార్మిక హక్కులు, పరిశ్రమల సామాజిక బాధ్యతలపై మళ్లీ ప్రశ్నలు లేవనెత్తుతోంది

## గృహ ప్రవేశానికి సర్పంచ్ హాజరు



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కూనబోయిన లావణ్య సుధాకర్ దంపతుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్మామిడి రాజు శనివారం హాజరయ్యారు.ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని సందర్శించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశన్నపల్లె గ్రామ సర్పంచ్ పోతురాజు చంటి,వార్డు సభ్యులు రేగుల కార్తిక్,అంతటి శ్రీకాంత్ గౌడ్,కూనబోయిన రఘు,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



గ్రామాల చెరువులను కాపాడుకునే భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంటుందని నీటిపారుదల శాఖ ఏ ఈ రాధిక పేర్కొన్నారు.ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మండలంలోని అనంతారం గ్రామ చెరువు వద్ద రైతు వారోత్సవాలు నిర్వహించారు.సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రైతులకు ఉపయోగపడే పలు అంశాలపై అవగాహన కల్పించారు.ముఖ్యంగా చెరువుల పరిరక్షణ,గ్రామాభివృద్ధి,వ్యవసాయానికి నీటి వనరుల ప్రాధాన్యతపై చర్చించారు.అలాగే చెరువులో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం,చెరువు పూడిక సమస్యను నివారించేందుకు తీసుకోవాల్సి న చర్యలపై చర్చించారు.ఈ కార్యక్రమంలోమత్య శాఖ చైర్మన్ చొప్ప రామచంద్రం,పారిశ్రామిక సంఘ సభ్యులు,ఇరిగేషన్ శాఖ ఏఈలు దిలీప్,సిబ్బంది పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు చొప్పరి సుధాకర్ తల్లి మరణించడముతో రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ శనివారం అంతిమ యాత్రలో పాల్గొన్నారు.మండలంలోని సిరికొండ గ్రామంలో జరిగిన అంత్య క్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు.చొప్పరి సుధాకర్ ని ఓదార్చి మనోధైర్యం నింపాడు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి,మండల అధ్యక్షులు బట్టి చంద్రమోళి,ఎమ్మార్పీఎస్ నాయకులు గుండేటి రాజు,జెర్రిపోతుల అనిల్,రమేష్,లక్ష్మణ్, స్వామి,నారాయణ పాల్గొన్నారు

# 11 మే నుండి 17 మే వరకు ప్రత్యేక విద్యా వారోత్సవాలు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

11 మే నుండి 17 మే వరకు ప్రత్యేక విద్యా వారోత్సవాలుఘనంగా నిర్వహించాలనీ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు పేర్కొన్నారుప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 2026 11 మే నుండి 17 మే వరకు ప్రత్యేక విద్యా వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు తెలిపారు.శనివారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ,విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల్లో సృజనాత్మకత, పఠనాభిరుచి పెంపొందించడం, ప్రభుత్వ పాఠశాలలలో నమోదు శాతం పెంచడం లక్ష్యంగా వారం రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.విద్యా వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు చేపట్టే ప్రత్యేక కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.2026 మే 11 ఫౌండేషన్ డే,సమ్మర్ క్యాంప్ నిర్వహణ లో భాగంగా మొదటి రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో ప్రత్యేక విద్య వారోత్సవాలను ప్రారంభించనున్నారు.12వ తేదీన ఎస్ఎస్‌సి రిమీడియల్ క్యాంపుల ప్రారంభం ఇంటర్మీడియట్ రిమీడియల్ క్యాంపుల ముగింపు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.కొరుట్ల జెడ్పీహెచ్ఎస్‌లో 62 మంది విద్యార్థులతో,జగిత్యాల ధరూర్ క్యాంపులో 80 మంది విద్యార్థులతో రిమీడియల్ తరగతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. సబ్జెక్ట్ వారీగా ఫెయిల్ అయిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ అందించనున్నారు.



క్యాంపులకు హాజరయ్యే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించనున్నారు. మూడవరోజు పాఠశాల విద్యా అభివృద్ధిపై సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులతో వర్క్‌షాప్‌లు నిర్వహించనున్నారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి,విద్యార్థుల నమోదు,మౌలిక సదుపాయాల మెరుగుదలపై చర్చించనున్నారు. నాలుగవ రోజునజయశంకర్ బడి బాట" కార్యక్రమంతో పాటు మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించనున్నారు.ఇంటింటికీ వెళ్లి విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, విద్యా ప్రమాణాలు,సంక్షేమ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు.ఐదవ రోజు లైబ్రరీ డే కార్యక్రమాన్ని అన్ని పాఠశాలలు,కమ్యూనిటీ లైబ్రరీల్లో నిర్వహించనున్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత, డిఇఓ కె.రాము, డిఆర్డిఓ రఘువరన్, డి సి ఓ మనోజ్ కుమార్,డి పి ఆర్ ఓ నరేష్, డి సి ఎస్ ఓ జితేందర్ రెడ్డి,డి ఎం విజితేంద్ర ప్రసాద్,డిఎం మార్కెటింగ్ ప్రకాష్, ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ అరిగెల అశోక్, కలెక్టరేట్ ఏవో కిషన్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## వయోవృద్ధుల చట్టంపై అవగాహన సదస్సు

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం పై వయోధికులకు, వారి కొడుకులు, కోడళ్ళకు, వివిధ సంఘాల ప్రతినిధులకు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా సమావేశ మందిరంలో శనివారం జరిగిన ఈ సదస్సులో సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సీ. హన్మంత్ రెడ్డి 63వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. అనంతరం ఈ సదస్సు కు,వేడుకలకు ముఖ్యఅతిథి గా హాజరైన హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధులైన తల్లి దండ్రులను పోషించకుండా నిరాదరిస్తే చట్టప్రకారం వారికి ఆరు మాసాల జైలు శిక్ష, జరిమానా విధించుటకు,వారు పొందిన ఆస్తిని తిరిగి తల్లి దండ్రుల పేరిట పట్టా మార్పిడికి వీలుందని హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సీ హన్మంత్ రెడ్డి,జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం, ధర్మపురి సీ.డి.పి. ఓ. బి. వాణిశ్రీ, సీనియర్ సిటిజెన్స్ జిల్లా సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్,ఉపాధ్యక్షులు ఎం. డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే. సత్యనారాయణ, ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు కండ్ల గంగాధర్, గొల్లపల్లి అధ్యక్షులు వీరారెడ్డి,కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం,బుగ్గారం అధ్యక్షులు దుబ్బేష్,జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి. రాజేశ్వర్,బీసీ మహిళా సంఘాల జిల్లా నేతలు గంగము జలజ, శ్రీమంజరి, సింగం పద్మ, వివిధ సంఘాల నాయకులు సయ్యద్ యూసుఫ్,వజీర్, ప్రసాద్,కొండాపూర్‌యాకుబ్ హుస్సేన్,పుప్పాల నర్సింగా రావు,నారాయణ, బండారి ముత్తయ్య, అసిఫ్ ఖాజా,బాలయ్య, పుత్రయ్య సీనియర్ సిటిజెన్ల, పెన్షనర్ల, బీసీ జేఏసీ, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ 2026

## ఈ నెల 23, 24 తేదీలలో నిర్వహణ

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

రాష్ట్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ తెలంగాణ ఛాంపియన్షిప్ 2026 పోటీలకు జగిత్యాల జిల్లా క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బి రామకృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 23 మరియు 24 తేదీలలో "జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్"ను నిర్వహించనున్నట్లు ఈ పోటీలను వివిధ వయోపరిమితులలో పురుషులు మరియు మహిళలకు విడివిడిగా నిర్వహించనున్నారు. జూనియర్ విభాగంలో అండర్11, అండర్13, అండర్15, అండర్17, అండర్19 ఉంటాయని, అలాగే ఓపెన్ విభాగంలో మెన్ మరియు ఉమెన్తో పాటు మాస్టర్స్ విభాగంలో 35+ నుండి 75+, మరియు 80+ కేటగిరీలలో పోటీలు ఉంటాయని తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలను, రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ ఛాంపియన్షిప్ పోటీలలో జగిత్యాల జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించడానికి ఎంపిక చేయనున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. క్రీడాకారులు, విద్యార్థులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ పి. రామ్మోహన్రావు మాట్లాడుతూ క్రీడల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వారితో పాటు ఉపాధ్యక్షులు పి. శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ జి. వెంకటరమణ, కోశాధికారి సిహెచ్. మహేందర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎ. విజయ్ కుమార్, వి. కిషోర్ కుమార్, డి. మహేష్, ఎస్. నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గర్ల్స్ హైస్కూల్లో సమ్మర్ క్యాంప్

**జగిత్యాల టౌన్, ప్రభాత వార్త.**

రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు జిల్లా విద్యాధికారి కె . రాము సూచనల మేరకు పీఎం శ్రీ ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ పాత బస్టాండ్ జగిత్యాలలో ఈనెల 11 నుంచి 25వ తేదీ వరకు విద్యార్థిని విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ఉంటుందని విద్యార్థులు తమ పేరు నమోదు చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు షేక్ చాంద్ తెలిపారు. ఈ క్యాంపులో విద్యార్థినీ విద్యార్థులకు టైలరింగ్ కుట్లు అల్లికలు చిత్రలేఖనం సంగీతం వ్యక్తిత్వ వికాసం గణితంలో మెలకువలు చెస్ తదితర ఇండోర్ గేమ్స్ స్టోరీ టెల్లింగ్ ఆంగ్లంలో మెలకువలు నేర్పించనున్నామని వివరించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఎవరైనా ఈ క్యాంపులో శిక్షణ తీసుకోవచ్చని వారు పేర్కొన్నారు. ఇతర వివరములకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

## కండ్లపల్లి మోడల్ స్కూల్‌లో మే 11 నుండి సమ్మర్ క్యాంప్



**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థుల కోసం వేసవి శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి ములస్తాం గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు కొనసాగే ఈ శిబిరం ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఆరో తరగతి నుండి తొమ్మిదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనడానికి అర్హులని,విద్యార్థి ఏ పాఠశాలలో చదువుతున్నప్పటికీ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేశారు.శిబిరంలో భాగంగా విద్యార్థులకు యోగా, సంగీతం,కుట్టు శిక్షణతో పాటు వివిధ రకాల క్రీడల్లో నైపుణ్యం కలిగిన శిక్షకుల ద్వారా శిక్షణ ఇస్తారని వివరించారు.విద్యార్థులు తమ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని కోరారు.ఆసక్తి గల విద్యార్థులు ఇతర వివరాల కోసం పాఠశాల ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## ఉచిత వేసవి శిబిరం సద్వినియోగం చేసుకోవాలి



**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:** జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంప్ లోని పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ పాఠశాల నందు 11 .5 .2026 నుండి 25 .5. 2026 వరకు ఉచిత వేసవి శిబిరం నిర్వహించబడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి వెల్లడించారు. ఈ వేసవి శిబిరంలో 100 మంది విద్యార్థులకు మాత్రమే పాల్గొనే అవకాశం ఉంది. ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. 11.5.2026 రోజున తల్లిదండ్రుల అంగీకార పత్రంతో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు మాత్రమే ఈ ఉచిత వేసవి శిబిరంలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు శిబిరం నిర్వహించబడును. ఈ శిబిరంలో విద్యార్థులకు సృజనాత్మకత, లైవ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్, స్టోరీ టెల్లింగ్, కుట్లు అల్లికలు, భారతీయ భాష ఉత్సవాలు, క్విజ్ పోటీలు, స్థానిక సాంప్రదాయక ఆటల పోటీలు నిర్వహించబడును. కంప్యూటర్ విద్యలో ప్రత్యేక శిక్షణను ఇవ్వబడును. ముఖ్య గమనిక విద్యార్థినీ విద్యార్థులు ఏ పాఠశాలలో చదువుతున్నప్పటికీ ఈ వేసవి శిబిరంలో ఉచితంగా పాల్గొనవచ్చు.పట్టణంలోని పరిసర గ్రామాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని పాఠశాల హెచ్ ఎం అమర్ నాథ్ రెడ్డి కోరారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

**జగిత్యాల టౌన్ ప్రభ వార్త:** ఆదివారం10న ఆదివారం ఉదయం 09:00 గంటల నుండి ఉదయం 10:30 గంటల వరకు జగిత్యాల 33/11 కెవి టౌన్ సబ్‌స్టేషన్ మెయింటనెన్స్ దృష్ట్యా జగిత్యాల పట్టణంలోని రాం బజార్,పురాణిపేట, ఎల్‌జి రామ్ లాడ్జ్ ఏరియా,అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, కృష్ణనగర్, అరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి , సాయిరాం నగర్, కరీంనగర్ రోడ్డు, గోవింద్ పల్లి, గణేష్ టెంపుల్ ఏరియా, బైపాస్ రోడ్డు, శ్రీరాం నగర్, వెంకటాద్రినగర్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ అధికారులు వెల్లడిస్తున్నారు.

## రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ ఖన్నా

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

రాష్ట్రంలో రైతాంగ సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి బీజేపీ నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముఖేష్ ఖన్నా పేర్కొన్నారు.జగిత్యాల పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కొనుగోళ్లలో జాప్యంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అసంబద్ధమైన ఆన్లైన్ విధానాలే ధాన్యం కొనుగోళ్లలో జాప్యానికి ప్రధాన కారణమని అన్నారు జిపిఆర్ఎస్ ఇబ్బందులు, ట్రక్ షీట్లతో పాటు ధాన్యం తరలించే వాహనాలకు జిపిఆర్ఎస్ వంటి సాంకేతిక నిబంధనలు విధిండం వల్ల క్షేత్రస్థాయిలో సమస్యలు తలెత్తాయి.15 రోజుల జాప్యంలో ఈ సాంకేతిక లోపాల వల్లే ధాన్యం కొనుగోలు ప్రక్రియ 15 రోజులు ఆలస్యంగా ప్రారంభమైందని ఆయన స్పష్టం చేశారు.మక్కల కొనుగోలుకు కేంద్రం మొండిచేయి చూపిన రాష్ట్రం ముందడుగులో ఉందన్న ఆయన రాష్ట్రంలోని మొక్కజొన్న, జొన్న పంటలను పిఎస్ఎస్ పరిధిలోకి తీసుకుని కేంద్రమే కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కోరినప్పటికీ, కేంద్రం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం దురదృష్టకరమని ఆయన అన్నారు.



కరీంనగర్ వార్త

# రైస్ మిల్లర్ల దోపిడి

- 42 కిలోల 500 గ్రాముల అధిక తూకం
- అదనంగా 3 నుంచి 4 క్వింటల్ల ధాన్యం దోపిడి
- ప్రభుత్వ మద్దతు ధరకు మంగళం
- గ్రేడ్‌బి ద్వారా వరిధాన్యం కొనుగోళ్లు నష్టం పోతున్న రైతులు
- మిల్లర్ల సిండికేట్..? చేతులెత్తేసిన అధికారులు



కట్కూరి వెంకట్ రెడ్డి, రైతు.. వేగురుపల్లి గ్రామం



మానకొండూర్, ప్రభాతవార్త :

రైస్ మిల్లర్లు తాలు, తరుగు, పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని జిల్లా ఉన్నత అధికారులు హెచ్చరిస్తున్నా, రైస్ మిల్లర్ల దోపిడీ మాత్రం ఆగడం లేదు కొనుగోలు కేంద్రాలలో 40 కిలోల 600 గ్రాముల ధాన్యం తూకానికి బదులుగా 42 కిలోల 500 గ్రాములు అధిక తూకం వేస్తేనే ధాన్యం దిగుమతి చేసుకుంటామని, అదికూడా గ్రేడ్ బి ద్వారానే దిగుమతి చేసుకుంటామని రైస్ మిల్లర్ల యజమానులు బాహాటంగానే చెబుతున్నారని సెంటర్ ఇన్చార్జిలు చెబుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలో 21 కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అందులో ఏఎంసీ 1)హకా 2) పిఏసిఎస్ 11) ఐకెపి 7) కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం క్వింటాల్ వరి ధాన్యంకు మద్దతు ధర ( గ్రేడ్ ఏ),రూ.2389 (గ్రేడ్ బి),రూ.2369 గా ప్రకటించింది. కానీ రైస్ మిల్లర్ల యాజమానులు ఏ గ్రేడ్ కు మంగళం పాడి నాణ్యమైన ధాన్యాన్ని కూడ బి గ్రేడ్ ద్వారానే కొనుగోలు చేస్తున్నారు.సెంటర్ల నుంచి మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు కావాలనే దిగుమతి చేసుకోకుండా జాప్యం చేయడంతో ఐకేపీ సెంటర్ల నిర్వాహకులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వార మిల్లుకు గ్రేడ్ బి తో ట్రక్ షీట్లో నమోదు చేయటంతో ఎలాంటి అభ్యంతరం లేకుండానే గ్రేడ్ బి తో వరి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఒక ట్రాక్టర్ లోడులో 60 కింటాల్లకు బదులుగా 64 క్వింటాళ్ల దాన్యం మిల్లుకు చేరుతుంది. రైతుల నుండి నాలుగు క్వింటాల ధాన్యాన్ని మిల్లర్లు దోపిడీ చేస్తున్నారు. ఒక ట్రాక్టర్ లోడ్ కు అదనంగా రైతుల నుండి దాదాపు రూ.10 వేల వరకు ఆదాయాన్ని పొందుతున్నారు. మిల్లర్ల సిండికేట్ ను వారి దోపిడీని గమనించి అధికారులు సైతం మౌనం వహించటం పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మౌనం వీడి రైతులకు న్యాయం చేస్తారో లేదో చూడాలి.

### ◉15 క్వింటాల్ల ధాన్యం నష్టపోయాను

వేగురుపల్లి ఐకెపి కొనుగోలు కేంద్రంలో 4 ట్రాక్టర్ల ద్వారా 240 క్వింటాల ధాన్యం విక్రయించిన, 40 కిలోల 600 గ్రాముల తూకానికి బదులు 42 రెండు కిలోల 500 గ్రాములు తూకం వేశారు. ఎందుకు అదనంగా తూకం వేస్తున్నారని సెంటర్ ఇన్చార్జి ని ప్రశ్నిస్తే 42.500తూకం వేస్తేనే మిల్లు యజమానులు దిగుమతి చేసుకుంటున్నారని చెప్పాడు. అధిక తూకం వలన దాదాపు 15 క్వింటాల్ల ధాన్యం నష్టపోయాను. ట్రాక్టర్ల ద్వారా మిల్లుకుపోయిన ధాన్యం గ్రేడ్ బి కింద దిగుమతి చేసుకున్నారు. క్వింటాలు కు రూ.20 చొప్పున సుమారు రూ. 5 వేల వరకు నష్టపోయిన, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకుపోయిన అధికారులు పట్టించుకోవడం లేదు.

### ◉పంటను అమ్ముకోడానికి అష్ట,కష్టాలు పడాల్సి వస్తోంది

పున్నం మల్లయ్య, రైతు..వేగురుపల్లి గ్రామం



పంట సమయంలో యూరియా కోసం అష్ట,కష్టాలు పడ్డాము, అన్ని ఇబ్బందులు ఎదుర్కొని కష్టపడి పండించి కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే పంటను అమ్ముకోవడానికి కూడా అష్ట కష్టాలు పడాల్సి వస్తోంది. లారీలు రావు, ట్రాక్టర్లు రావు, తీరా ట్రాక్టర్లు వస్తే హమాలీలు రారు, అన్ని అనుకూలించి కాంట పెడితే రైస్ మిల్లోళ్లు ఇబ్బందులు పెడుతున్నారు. వాళ్లకు కావాల్సిన వేటు రాకపోతే బస్తాలు కట్ చేస్తున్నారు.గురువారం నా వడ్లను కాంట వేశారు. బస్తాకు 42. కిలోల,500 తూకం వేసారు. వడ్లను మిల్లర్లు బి గ్రేడ్ కింద దించుకున్నారు.తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను రైస్ మిల్లర్లు దోచుకుంటున్నారు.ట్రాక్టర్ లోడ్ లో 63. నుండి 64 క్వింటాల్ల వేటు వస్తేనే దించుకుంటున్నారు. లేకపోతే బస్తాలు కట్ చేస్తున్నారు.అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. ఇదేనా రైతును రాజును చేయడం అంటే? ఇప్పటికైనా అధికారులు, నాయకులు మిల్లర్ల దోపిడి అరికట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

## బిఆర్ఎస్ బంద్ ప్రశాంతం

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:



కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై జరిగిన దాడికి నిరసనగా జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ చేపట్టిన బంద్ శనివారం ప్రశాంతంగా ముగిసింది.బిఆర్ఎస్ నేతలు బందుకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు మరికొంతమంది ముఖ్య నేతలను గృహ నిర్బంధం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఇటువంటి భౌతిక దాడులు చూడలేదన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతివిమర్శలు ఉండడం సహజమే కానీ ఇటువంటి దాడులను ఖండిస్తున్నామని తెలిపారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు.బంద్ కు సహకరించిన నగర ప్రజలతో పాటు వ్యాపార,వాణిజ్య వర్గాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## చలో పరేడ్ గ్రౌండ్

జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 10న ఆదివారం హైదరాబాద్ రానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు బిజెపి శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి, సభను సక్సెస్ చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం కరీంనగర్ లోని టవర్ సర్కిల్లో ప్రధాని మోదీ సభకు తరలి వెళ్లే వాహనాలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, కార్పొరేటర్లు , బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడోసారి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి హైదరాబాద్ వస్తున్నారని తెలిపారు.ఈ నేపథ్యంలో లక్షలాది మందితో నేడు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలన్నారు. ప్రధాని మోదీ సభను సక్సెస్ చేయాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలందరిపై ఉందన్నారు. ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలనే ఆలోచనతో జిల్లా పార్టీ ఉందని, ఆ దిశలోనే అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేయాలని సూచించారు. సభకు స్వచ్ఛందంగా తరలివచ్చే వారి కోసం రవాణా, కనీస సౌకర్యాలను ఏర్పాటు చేశామని, వాటిని వినియోగించుకోవాలని కోరారు.

## రోడ్ సేఫ్టీ ప్రీమియం లీగ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ గ్రామంలో వాగేశ్వరి కాలేజీ గ్రౌండ్ వేదికగా జరిగిన రామకృష్ణ కాలనీ ప్రీమియర్ లీగ్ ( రోడ్ సేఫ్టీ ప్రీమియర్ లీగ్ ) రోడ్లపై అమానుషంగా జరుగుతున్నట్టువంటి యాక్సిడెంట్ల దృష్ట్యా గ్రామ ప్రజల్లో, ముఖ్యంగా యువకులలో చైతన్యం తెచ్చే విధంగా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ఈ రోడ్ సేఫ్టీ ప్రీమియర్ లీగ్ ను రామకృష్ణ కాలనీ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గుజ్జుల శ్వేతప్రణీత్ రెడ్డి, ఉపసర్పంచ్ పోలం మల్లేష్, వార్డు సభ్యులు కొమ్మెర వెంకట్రెడ్డి , మాచర్ల సౌజన్యఅనిల్ గౌడ్, మాచర్ల శ్రీలతశ్రీనివాస్ గౌడ్, కల్వల బాల స్వామి, కాంపెల్లి సుమలత అంజయ్య, రొడ్డ శ్రీకాంత్, దాడి దేవకీదేలు, ఆసిఫ్, బూతం శ్రీకాంత్, వాగేశ్వరి కళాశాలల ఇన్చార్జ్ ప్రకాశ్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం క్రికెట్ పోటీల్లో భాగంగ ఇరుజట్లకి శుభాకాంక్షలు తెలిపి సర్పంచ్ గుజ్జుల శ్వేతప్రణీత్ రెడ్డి టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించడం జరిగింది.

## నాగార్జున డెయిరి ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి అందజేత

మానకొండూర్,ప్రభాతవార్త: మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామంలో అనవేని బుచ్చమ్మ లక్ష్మీ నరసయ్య పాల ఉత్పత్తిదారులు కూతురు వివా హానికి నాగార్జున డెయిరి సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు కళ్యాణ లక్ష్మి పథకంలో భాగంగా రూ. 10,116 రూపాయల చెక్కును శనివారం అం దజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఎరుకల శ్రీ నివా స్ గౌడ్ పాల్గొని, వారి చేతుల మీదుగా రూ, 10116 రూపాయల చె క్కును అందజేసి, నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్య క్రమంలో నాగార్జున డెయిరి రూట్ సూపర్వైజర్ స్వామి, గ్రామ కార్య దర్శి మెండి లక్ష్మి మహేష్, పాల్గొన్నారు.



## దేవంపల్లి సొసైటీ చైర్మన్‌గా కసిరెడ్డి లత నూతన బాధ్యతలు

మానకొండూరు, ప్రభాతవార్త:



ప్యాక్స్ పాలకవర్గ రద్దు పై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. గత ఫిబ్రవరిలో రద్దు చేసిన కమిటీలను తిరిగి కొనసాగించాలని స్పష్టం చేయడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు మానకొండూర్ మండలం దేవంపల్లి సొసైటీ చైర్మన్‌గా కసిరెడ్డి లత రెడ్డి, పాలకవర్గం నూతన బాధ్యతలను శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా చైర్మన్ కసిరెడ్డి లత రెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి పాలకవర్గం రైతులు సహకరించాలని కోరారు. మాపై నమ్మకంతో తిరిగి బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి పాలకవర్గం పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో మల్లికార్జున రెడ్డి పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

చందుర్తి / ప్రభాతవార్త

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు అన్నాడి వినోద ఇటీవల అనారో గ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.. వినోద మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వారి సేవలను గుర్తు చేసుకున్నారు.. వినోద భర్త మల్లారెడ్డి, కుమారుడు రామకృష్ణారెడ్డి, కూతురు సుజాత రెడ్డి ని ఓదార్చారు, ఆది శ్రీనివాస్ వెంట మాజీ జెడ్పిటిసి



నాగం కుమార్, సర్పంచ్ కటకం మల్లేశం నాయకులు ముస్కు మల్లారెడ్డి, డాక్టర్ అజీమ్, పల్లపు ఇసాక్, ఏనుగుల లచ్చిరెడ్డి, బుర్ర వెంకటి గౌడ్, నేతికుంట జలపతి, కుమ్మరి స్వామి,రఘుపతి తదితరులు ఉన్నారు.

# దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు

## హుజురాబాద్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్



**జమ్మికుంట ప్రుజూరాబాద్, ప్రభాతవార్త:** బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు లోలోపల ఒప్పందం కుదుర్చుకొని పైకి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నట్టు నటించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడతల ప్రణవ్ విమర్శించారు. శనివారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ బంద్ కు బిఆర్ఎస్ నాయకులు పిలునివ్వడం దేనికి సంకేతమని, ప్రజల కష్టాలు తీర్చడానికి ఈ బంద్ ఆ లేక వ్యక్తిగత బలప్రదర్శన చూపెట్టడానికి, చిల్లర రాజకీయం చేయడానికి ఈ బంద్ చేస్తున్నారో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తెలపాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో సహేతుక విమర్శలు ఉండాలి కానీ వ్యక్తిగత విషయాలు, విమర్శలు చేయడం మంచిది కాదని, మొదటినుండి చెప్పున్నట్లు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు రెండూ దొందు దొందే అని పైకి కొట్లాడినట్టు నటించినా లోపలికి ఒక్కటే అని అన్నారు. పీఎంజె షాపు లో బాధితులకు న్యాయం చేస్తామని, అలాగే నిందితులను అతి త్వరలో పట్టుకుంటామని పోలీసులు విచారణగా చేపట్టి,తమ విధి నిర్వహణ వారు చేస్తున్నారని, స్వయంగా ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రిగా ఉండడం ఈ కేసులో నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు. పోలీసుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా మాట్లాడడం మంచిది కాదని, దొంగతనాన్ని కూడా రాజకీయం కోసం వాడుకోవడం ఎంత వరకు సబబు అని మండిపడ్డారు. సోషల్ మీడియాలో రీల్స్ మీద ఉన్న ధ్యాస ప్రజల సమస్యల మీద కౌశిక్ రెడ్డికి లేదని, వావిలాల సమీపంలో అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులను పరామర్శించే సమయంలో లేదా అని మండిపడ్డారు.

### కరీంనగర్ జిల్లా ప్రశాంతంగా ఉంది.. ఎలాంటి ఆందోళన లేదు...

బాధ్యతాయుత పదవిలో ఉన్న కేంద్ర హోం మంత్రి సహాయ మంత్రి బండి సంజయ్, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలి తప్ప, కరీంనగర్ జిల్లాలో ఏదో జరుగుతుంది అన్నట్టు సోషల్ మీడియా లో అవాస్తవాలు ప్రచారం చేయడం సబబుకాదని, అలాంటిది ఏం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండున్నేండ్లలో నేర నియంత్రణకు అనేక చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. కౌశిక్ రెడ్డికి పోలీసు వాహనాలను ముందు వెనకాల ఉంచుకోవాలనే సోకు ఉందని అందుకే ఇలా హైలెట్ కావాలని లేనివి ఉన్నట్టుగా కల్పిస్తున్నాడని అన్నారు. హుజురాబాద్ లో మొఖం లేక కరీంనగర్ వెళ్ళి అక్కడ చిల్లర రాజకీయ వేషాలు వేస్తున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే అంటే ఛీ ఛీ అనే స్థాయికి తీసుకొచ్చాడనీ, ఎమ్మెల్యేగా అయి ప్రజలను పీడించడం తప్ప ప్రజలకు చేసింది ఏం లేదని మండిపడ్డారు.

### కేటీఆర్ కు అధికార దాహం పెరిగింది

వరంగల్ లో జరిగిన బీఆర్ఎస్ రైతుల సమావేశంలో కాంగ్రెస్ పై విమర్శలు చూస్తుంటే కేటీఆర్ లో అధికార దాహం స్పష్టంగా కనిపిస్తుందని, ఎంత ఫ్రస్టేషన్ ఉందో అర్థం అవుతుందని, బహుశా కౌశిక్ రెడ్డి గాలి కేటీఆర్ కు కూడా సోకినట్టుందని అందుకే ఇలా పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నాడని అన్నారు. కేటీఆర్ మాట్లాడిన మాటలను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పక్షాన బేషరతుగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోపే రుణమాఫీ చేశామని పదేళ్లలో వారు చేయలేని రుణమాఫీ ఒకే సంవత్సరంలో 22,000/ వేల కోట్ల చేశామని, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు వరి వేస్తే ఉరి అని ఆనాడు అంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్నవడ్లు పండిస్తే క్వింటాకి 500 రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకున్నామని, సన్నబియ్యం ఇస్తున్నామని,రైతు భరోసా ద్వారా రైతులను ఆదుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, డైరెక్టర్లు, ఉప అధ్యక్షులు, జిల్లా అధికార ప్రతినిదులు, మండల, పట్టణఅధ్యక్షులు, మహిళ అధ్యకురాల్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఎస్పీ ఆదిలాబాద్ జోన్। సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయండి

## జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్...



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** బీఎస్పీ ఆదిలాబాద్ జోన్1 సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. బహుజన సమాజ్ పార్టీ హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమీక్షా సమావేశం జమ్మికుంట ప్రభు ఆర్ట్స్ గ్యాలరీలో శనివారం హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు మంద సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నల్లాల శ్రీనివాస్, పార్లమెంట్ ఇంచార్జ్ దొడ్డ సమ్మయ్య లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ రానున్న ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) గ్రామ గ్రామాన గడపగడపకు తీసుకువెళ్లే విధంగాఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అగ్రకుల పేదలందర్నీ ఏకం చేస్తూ గెలిపే లక్ష్యంగా అసెంబ్లీ కమిటీలతో పాటు సెక్టార్ కమిటీలు, బూత్ కమిటీల నిర్మాణాలు బలోపేతం చేయాలని సూచించారు. ఈనెల 14న కరీంనగర్ లో జరిగే ఆదిలాబాద్ జోన్1 పరిధిలో జరిగే సమీక్ష సమావేశాన్ని విజయ వంతం చేయాలని జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర రథసార ఇబ్రహీం శేఖర్, నేషనల్ చీఫ్ సెక్టార్ కోఆర్డినేటర్ , మాజీ ఎమ్మెల్సీ అతార్ సింగ్ రావ్, మరో కోఆర్డినేటర్ సురేష్ ఆర్య, , రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్, అదిలాబాద్ జోన్ 1 చీఫ్ కోఆర్డినేటర్ నిషాని రామచంద్రం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, జూపాక గ్రామ ఉపసర్పంచ్ గిన్నారపు మహేందర్, హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జులు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు), వేల్పుల మల్లేశం, ఎమ్మెల్యే, ఎంపీ కంటెస్టెడ్ అభ్యర్థి మారపల్లి మొగిలయ్య, సీనియర్ నాయకులు ఈదునూరి రమేష్, హుజురాబాద్ అసెంబ్లీ కమిటీ నాయకులు, గరిగే చంద్రయ్య, మారముల్లా సదయ్య, రాచపల్లి రమేష్, సీనియర్ నాయకులు మామిండ్ల మల్లయ్య, బీఎస్పీ కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు ఉల్లెందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులు

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త:** జిల్లా బందుకు బిఆర్ఎస్ పార్టీ పిలుపు ఇచ్చిన నేపథ్యం లో శనివారం తెల్లవారు జామున హుజురా బాద్ ప్రాంతంలోని పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. శాంతి భద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లకూడదనే ఉద్దేశంతో వీరిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం సొంత పూచికత్తుపై వారిని విడుదల చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు బండ శ్రీనివాస్, కౌన్సిలర్ వర్ధినేని రవీందర్ రావు, కేశిరెడ్డి లావణ్య, గందె శ్రీనివాస్, సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, నాయకులు ప్రతాప తిరుమల్ రెడ్డి, పంజాల కృష్ణ, బత్తుల సమ్మయ్య, వెంపటి సతీష్, తులసి లక్ష్మణమూర్తి, భాస్కర్, సాయి కృష్ణ తదితరులు ఉన్నారు.



# ముందస్తు బిఆర్ఎస్ నాయకుల అరెస్టు

**సైదాపూర్, ప్రభాత వార్త:** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య నెలకొన్న రాజకీయ వివాదంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం కరీంనగర్ బంద్ కు పీలుపునిచ్చిన విషయం తెలిసిందే. కాగా బంద్ విజయ వంతం కాకుండా పోలీసులు సైదాపూర్ మండల బీఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదుపులోకి తీసుకున్న వారిలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సోమవారపు రాజయ్య, మాజీ సర్పంచులు తాటిపల్లి యుగేందర్ రెడ్డి, రేగుల అశోక్, బీఆర్ఎస్ నాయకులు పైడిపల్లి రవీందర్ గౌడ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# హుజూరాబాద్ వార్త



# కమలాపూర్‌లో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న వొడతల ప్రణవ్

కమలాపూర్: ప్రభాతవార్త.



కమలాపూర్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధిదారుడి నూతన గృహప్రవేశ వేడుకకు హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ వొడతల ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మంగళహారతులతో ఘన స్వాగతం పలకగా, ప్రణవ్ రిబ్బన్ కట్ చేసి గృహం లోకి ప్రవేశించి నూతన గృహస్తులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, వాటిలో చాలా వరకు నిర్మాణాలు పూర్తి దశకు చేరుకున్నాయని తెలిపారు. నెలాఖరులోపు రెండో విడత ఇళ్లను కూడా మంజూరు చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు. అర్హులైన పేదలకు ఇల్లు కల్పించి గౌరవప్రదమైన జీవనం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు...



**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:** నేడు హైదరాబాద్ లో సాయంత్రం 3:00 గంటలకు జరిగే మోడీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు బలపరచాల్సిన అవసరం ఉందని అన్నారు. నరేంద్ర మోడీ రాక భారతీయ జనతా పార్టీ శ్రేనులకు కొత్త ఉత్సాహం ఇస్తుందని, ఈ బహిరంగ సభ తో తెలంగాణ రాజకీయాల్లో పెను మార్పులు జరుగుతాయని జోష్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల పాలు చేసిందని, ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని, ఈ రెండు పార్టీల పైన తెలంగాణ ప్రజలకు పూర్తిగా విశ్వాసం పోయిందని తెలిపారు. తెలంగాణ ప్రజలు నరేంద్ర మోడీ పరిపాలన పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి అండగా నిలబడతారని సంపత్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ శ్రేణులు, మోడీ అభిమానులు భారీగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు.

# బి ఆర్ ఎస్ నేతల ముందస్తు అరెస్ట్

**వీణవంక,ప్రభాత వార్త:**

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కారు ధ్వంసం,ఆయన పై దాడికి యత్నించిన బీజేపీ నేతల తీరును నిరసిస్తూ బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు జి వి ఇచ్చిన జిల్లా బంద్ పిలుపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వీణవంక మండల కేంద్రంతో మండలములోని బి ఆర్ ఎస్ నేతలను శని వారం ముందస్తుగా అరెస్ట్ చేసి సాయంత్రం స్వంత పూచీ కత్తుపై ఎస్సై ఆవుల తిరుపతి వదిలి పెట్టారు.

# పేదలకు గుంట భూమి లేదు.. బడా కాంట్రాక్టర్లకు ఎకరాల ప్రభుత్వ భూములా?

**11 ఎకరాల 31 గుంటలు ఆక్రమణకు గురయ్యాయంటూ గ్రామస్తుల ఆరోపణ**

**సర్వే నెంబర్ 221లో భారీ అక్రమాలపై కనుకుల గ్రామంలో ఆగ్రహ జ్వాలలు**

**అక్రమ పట్టాలు,నాలా కన్వర్షన్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్**

**ప్రభుత్వ భూమిని దోచుకున్న వారిపై చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తప్పదు**

**జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తాసిల్దార్ స్పందించాలి**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని కనుకుల గ్రామ శివారులోని సర్వే నెంబర్ 221 ప్రభుత్వ భూమిపై వెలుగుచూస్తున్న అక్రమాల వ్యవహారం తీవ్ర సంచలనంగా మారింది. గైరాన్ ల్యాండ్‌గా, బంజరాయిగా ప్రభుత్వ రికార్డుల్లో నమోదై ఉన్న భూమిని కొంతమంది బడా భూస్వాములు, కాంట్రాక్టర్లు అధికారుల అండదండలతో అక్రమంగా పట్టా చేయించుకుని నాలా కన్వర్షన్ చేసుకున్నారంటూ గ్రామస్తులు మండిపడుతున్నారు.ప్రభుత్వ భూములను కబ్జా చేసి కోట్ల రూపాయల ఆస్తులుగా మార్చుకుంటున్న భూకబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం గ్రామస్తులు, రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.గ్రామస్తుల వివరాల ప్రకారం సర్వే నెంబర్ 221లో దాదాపు 101 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా, అందులో 11 ఎకరాల 31 గుంటలను అక్రమంగా ప్రైవేటు వ్యక్తుల పేర్లకు మార్చినట్లు ఆరోపించారు.గ్రామ ప్రజలు ఎన్నో దశాబ్దాలుగా ధాన్యం ఆరబెట్టేందుకు,పశువుల మేతకు,ప్రజా అవసరాలకు వినియోగిస్తున్న భూమిని బడా కాంట్రాక్టర్ల చేతుల్లోకి వెళ్లేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నకల్ సేత్వార్ రికార్డుల్లో ఈ భూమి స్పష్టంగా ప్రభుత్వ గైరాన్ ల్యాండ్‌గా నమోదై ఉన్నప్పటికీ, కొంతమంది వ్యక్తులు తప్పుడు ధృవపత్రాలు సృష్టించి బ్యాంకుల్లో మార్టేజ్ పెట్టి భారీ రుణాలు పొందినట్లు ఆరోపించారు.రెవెన్యూ రికార్డుల్లో పేర్లు లేకపోయినా ప్రభుత్వ భూమిని ప్రైవేటు ఆస్తిగా చూపించి బ్యాంకులను సైతం మోసం చేశారని విమర్శించారు. 'ఇది కేవలం భూకబ్జా మాత్రమే కాదు.. ప్రభుత్వ ఆస్తుల బహిరంగ దోపిడీ" అంటూ గ్రామస్తులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.'పేద రైతు ఒక్క గుంట భూమి పట్టా కోసం ఏళ్ల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగినా న్యాయం జరగదు. కానీ బడా కాంట్రాక్టర్లు, డబ్బున్న భూస్వాములకు మాత్రం ప్రభుత్వ భూములు ఎకరాల కొద్దీ కట్టబెడుతున్నారు. ఇది ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యమా..? లేక అధికారుల కుమ్మక్కా..?" అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.అక్రమ పట్టాలు, నాలా కన్వర్షన్లు వెంటనే రద్దు చేసి ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్న అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన అధికారులే భూకబ్జాదారులకు అండగా నిలుస్తున్నారంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు.గ్రామ సర్పంచ్ కర్రె కవిత కుమారస్వామి మాట్లాడుతూ గ్రామ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ భూమిని పరిరక్షించాలని కోరారు. గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం, పశువుల మేత భూమి, గొర్రెలు-మేకల మేపు ప్రాంతం, ప్రజా అవసరాల కోసం ఈ భూమిని వినియోగించవచ్చని తెలిపారు.గ్రామానికి ఉపయోగపడే ప్రభుత్వ భూమిని కొందరి స్వార్థ ప్రయోజనాల కోసం దోచుకోవడం దారుణమని అన్నారు.జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ తక్షణమే జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ చేపట్టి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.అక్రమ రిజిస్ట్రేషన్లు, నాలా కన్వర్షన్లు వెంటనే రద్దు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.లేదంటే కనుకుల, రామునిపల్లె, మారుతీనగర్ గ్రామాల ప్రజలతో కలిసి భారీ స్థాయిలో ధర్నాలు, రాస్తారోకోలు, కలెక్టరేట్ ముట్టడులు నిర్వహిస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. 'ప్రభుత్వ భూమిని కాపాడుకునేందుకు ఎంతదూరమైనా వెళ్తాం.. ఉద్యమిస్తాం అంటూ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్లకొండ వివేక్, మాజీ ఎంపిటిసి మైలారం నారాయణ, శక్తి రాజయ్య, మాచర్ల అశోక్‌కుమార్, గాండ్ల శంకర్, బొల్లం కుమార్, కుమార్‌రెడ్డి, మొగిలి శ్రీనివాస్, మీస శ్రీనివాస్, రామ్‌రెడ్డి, రాజేశం, తిరుమలేష్ పెద్ద సంఖ్యలో రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

**గోదావరిఖని టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి**

**5 ఇంక్లైన్, రమేష్‌నగర్ ప్రాంతాల్లో ముమ్మర తనిఖీలు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి హెచ్చరించారు. శనివారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5 ఇంక్లైన్, రమేష్‌నగర్ తదితర ప్రధాన ప్రాంతాల్లో ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఎస్.ఐ రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి వాహన సంబంధిత పత్రాలను కచ్చితంగా వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతి వేగంతో ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం,



సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం మరియు మైనర్ల చేత వాహనాలు నడిపించడం వంటి ప్రమాదకర చర్యలు చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని, నిబంధనలు పాటించడం ద్వారా ప్రాణాపాయ ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన వివరించారు. ఈ తనిఖీల్లో నిబంధనలు ఉల్లంఘించిన పలువురికి జరిమానాలు విధించి అవగాహన కల్పించారు.

## కావ్య జన్మదిన వేడుకల్లో సేవా స్ఫూర్తి

**తబితా ఆశ్రమంలో అన్నదానం నిర్వహించిన మాదిరెడ్డి ట్రస్ట్**

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సేవా కార్యక్రమాలతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న మాదిరెడ్డి ఇందుమతి భాస్కర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తన సేవా హృదయాన్ని చాటుకుంది. ట్రస్ట్ వ్యవస్థాపకులు స్వర్గీయ మాదిరెడ్డి నాగరాజు కుమార్తె కావ్య జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం రామగుండంలోని తబితా ఆశ్రమంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ మాట్లాడుతూ.. మాదిరెడ్డి కుటుంబం సేవా కార్యక్రమాలకు ఎప్పుడూ ముందుంటూ పేదలు, అనాథలు, నిరాశ్రయులకు అండగా నిలవడం



అభినందనీయమన్నారు. స్వర్గీయ మాదిరెడ్డి నాగరాజు సేవా భావాన్ని కుటుంబ సభ్యులు కొనసాగిస్తూ గోదావరిఖని, హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో ట్రస్ట్ ద్వారా సహాయక కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమని పేర్కొన్నారు.అన్నదాన కార్యక్రమంలో తబితా ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్, విమలతో పాటు ఆశ్రమంలోని చిన్నారులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది.

## నరేంద్ర మోడీ బహిరంగ సభను విజయవంతం చేయండి

చందుర్తి / ప్రభాతవార్త:

భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం హైదరాబాద్ లో నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు తరలివచ్చి విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు మొకిలే విజేందర్ పిలుపునిచ్చారు. శనివారం విజేందర్ మాట్లాడుతూ... దేశానికి అన్ని సామాజిక వర్గాలకు కేంద్ర ప్రభుత్వం వినూత్న పథకాలతో అమలు చేశారని,నరేంద్ర మోడీ నిర్వహించే బహిరంగ సభ కు చందుర్తి మండలంలో గ్రామ గ్రామాన రాజకీయాలకతీతంగా అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిజెపి నాయకులు అల్లాడి రమేష్, సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య, చిలుముల హమ్మయ్యచారి, పొంచెట్టి రాకేష్, నరాగుల గంగస్వామి, రాజశేఖర్, ఆది రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## సొంతింటి కల నెరవేరుస్తున్న ప్రభుత్వం

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు**

కాల్వ శ్రీరాంపూర్, ప్రభాతవార్త:



పేద ప్రజల సొంతింటి కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు అన్నారు. శనివారం మండలం లోని పెగడపల్లి గ్రామంలో సిరిసేటి సుజాత-సతీష్ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటిని నిర్మించుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ఇల్లు లేక పడుతున్న ఇబ్బందులను సీఎం రేవంత్ రెడ్డి తెలుసుకొని ఇందిరమ్మ ఇండ్ల పేరా సొంతింటి కలలను సహకారం చేసినట్లు పేర్కొన్నారు. అలాగే రెండో విడతలో కూడా పేద ప్రజలకు మరిన్ని ఇళ్ళను ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోపగాని సారయ్య గౌడ్, సర్పంచ్ ఆరెల్లి రమేష్ గౌడ్, ఉపసర్పంచ్ శ్రీనివాస్, నాయకులు పింగిలి మల్లారెడ్డి, కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతును ప్రభుత్వం ఆదుకోవాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు నిప్పంటుకొని మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైన కౌలు రైతు గోపి శ్రీనివాస్‌ను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ లు డిమాండ్ చేశారు. పెగడపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన మొక్కజొన్న పంట దగ్ధమైన స్థలాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత రైతు శ్రీనివాస్ ఎకరన్నర భూమిని కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంట సాగు చేయగా, పంట చేతికొచ్చే సమయంలో ప్రమాదవశాత్తు పంట పూర్తిగా కాలిపోయింది.సుమారు రూ. 1.50 లక్షల మేర పంట నష్టం జరిగినట్లు నేతలు తెలిపారు.రైతుబంధు సాయం అందక, కౌలు భారంతో ఉన్న రైతుకు ఈ నష్టం కోలుకోలేనిది అని, అన్నారు జిల్లా కలెక్టర్ మరియు ఎమ్మెల్యే వెంటనే స్పందించి పరిహారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జంగా శ్రీనివాస్ రెడ్డి, సుముఖం రవీందర్ రెడ్డి, నక్కల రాయమల్లు, అల్లంల సదయ్య, సుఖేందర్ రెడ్డి, శ్రీనివాస్, పెంట రవి,జంగ రాజిరెడ్డి మూల సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్నను దర్శించుకున్న సీఐ రంజిత్‌రావు

**ఓదెల,ప్రభాతవార్త:** సుల్తానాబాద్ సీఐగా నూతన బాధ్యతలు చేపట్టిన పి రంజిత్ రావు శనివారం పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయానికి శనివారం విచ్చేసి దైవ దర్శనం చేసుకున్న సీఐ పోన్నమనేని రంజిత్‌రావు స్థానిక ఎస్సై దీకొండ రమేష్‌తో కలిసి ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ సిబ్బంది ఆలయ లాంచనాలతో స్వాగతం పలికిన అంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ అర్చకులు ఆశీర్వచనము అందజేశారు ఆల య సిబ్బంది దేవుని ప్రసాదం మరియు ఫోటోతో ఆలయ సంప్రదాయం ప్ర కారం సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎస్సైలు దికొండ రమేష్, చంద్రకుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## ఎన్డీఏ పరీక్ష లో ఉత్తీర్ణులు అయిన కాడేట్స్

చొప్పదండి,ప్రభాతవార్త:





మండల పరిధిలో ని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ రుక్మాపూర్ కాడేట్స్ కె. నరేష్, ఆర్. సాయికుమార్, డి. అభినవ్ రెడ్డి లు ప్రతిష్టాత్మకమైన నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఎంట్రెన్స్ గత నెల ఏప్రిల్ లో జరిగిన పరీక్ష లో ఉత్తీర్ణులు అయ్యారని డైరెక్టర్ కర్నల్ రాజా, ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ రెడ్డి లు తెలిపారు. వీరు త్వరలో జరిగే ఎస్ ఎస్ బి ఇంటర్వ్యూ బోర్డు కు ఎంపిక అయినట్లు పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ లో కె. నరేశ్ 202426 బ్యాచ్ కాగా, ఆర్. సాయి కుమార్, డి. అభినవ్ రెడ్డి లు 2023 25 బ్యాచ్ కు చెందిన క్యాడెట్స్ అని తెలిపారు. కష్టపడి చదివిన దానికి తోడుగా గురువుల ప్రోత్సాహం వల్లే ఇంతటి ఫలితాలను సాధించడం జరిగిందని కాడేట్స్ తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకుని కాడేట్స్ విజయవంతం కావాలని కోరారు. అనిల్, ధర్మరాజు, ఎ డి ఐ లను, పి పి ఈ టి లను, బాక్సింగ్, ఇతర కోచ్ లను పాఠశాల డైరెక్టర్ కర్నల్ రాజా, ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ రెడ్డి, ఎస్ వి పి కె. శ్రీనివాస్, ప్రమోద్ రాజు, జె వి పి లు కాడేట్స్ ను అభినందించారు.

## రాష్ట్రానికి మోదీ రాక తెలంగాణ ప్రజలకు భరోసా

### మోదీ సభకు భారీ ఎత్తున తరలి రావాలి,

### మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ బొట్ల జయప్రసాద్

మల్యాల/ ప్రభాతవార్త



వరుసగా హ్యాట్రిక్ విజయాలతో భారత ప్రధానిగా ఎన్నికై విజయవంతంగా ఉత్తమ పాలన కొనసాగిస్తున్న ప్రధాని మోదీ మూడవసారి ఎన్నికైన అనంతరం మొదటిసారిగా మే 10న భాగ్య నగరానికి అడుగుపెడుతున్న సందర్భంగా జరిగే భారీ బహిరంగ సభకు భారీ ఎత్తున ప్రజలు కార్యకర్తలు తరలి వెళ్లి విజయవంతం చేయాలని మల్యాల మేజర్ పంచాయతీ సర్పంచ్ బొట్ల జయ బిజెపి నాయకులు ప్రసాద్ కోరారు, దేశ ప్రజల కోసం దేశ సమగ్ర ప్రగతి కోసం అనునిత్యం అత్యుత్తమైన పాలనతో సాధన చేస్తున్న మోదీ పర్యటనలో తెలంగారాష్ట్రంలో లక్షల కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించి తెలంగాణ ప్రజలకు అభివృద్ధి భరోసా కల్పించడమే కాకుండా, రానున్న రోజుల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని పేర్కొన్నారు, సాయంత్రం 4 గంటలకు సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగే వలో హైదరాబాద్ బహిరంగ సభను విజయవంతం చేయాలని వారు కోరారు

## నవ దంపతులకు పుస్తె మట్టెలు అందించిన కరీంనగర్ డైరీ

చొప్పదండి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామానికి చెందిన ముద్దసాని రాజేందర్ కుమార్తె వివాహం శనివారం జరగగా నవ దంపతులు సౌమ్యవినోద్ దంపతులకు కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో డైరీ ఇంచార్జి గోపాల్ డైరీ అందించిన పుస్తె, మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ముద్దసాని రంగన్న తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మోదీ సభను ప్రతి ఒక్కరు తరలి వచ్చి విజయవంతం చేయండి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల

చొప్పదండి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కి బాటలు వేసేందుకు, అనేక నిధులను అందించే క్రమంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో జరిగే భారీ బహిరంగ సభ కు వస్తున్నందున తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యకర్తలు, ప్రజలు, మేధావులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ కోరారు. ఈ మేరకు శనివారం చొప్పదండి లో విలేకరుల తో మాట్లాడుతూ భారత దేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలుపోతూ, దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న మోడీకి మనమంతా అండగా నిలవాలని లక్ష్మీ నారాయణ కోరారు.

## నిజం నిగ్గు తేల్చండి తప్పు ఎవ్వరివల్ల జరిగిన కఠినంగా శిక్షించాలి

### మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

చొప్పదండి,ప్రభాతవార్త:




ఎంతటి వారైనా చట్టానికి అందరూ సమానులే, ఒక కేంద్రమంత్రి కొడుకైన అంతే సమానం, పోలీసులు నిజాన్ని వెలికి తీసి కఠిన చర్యలు తీసుకోవాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం విలేకరుల తో మాట్లాడుతూ మొన్న జరిగిన దాడికూడ ఈ కేసుని పక్కదారి పట్టించేదుకే అనిపిస్తుంది అన్నారు. ఎందుకంటే బి ఆర్ ఎస్ పార్టీ అనేది రాష్ట్రం లో అతి పెద్ద శక్తి తెలంగాణలో దాని పైన దాడి చేస్తే రాష్ట్రం అంతా దాని పైనే ఫోకస్ ఉంటది అనే ఈ కేసును ఎవరు పట్టించుకోకుండా అవుతది అని చేసినట్టుగా భావిస్తున్నాము అన్నారు. అయితే ఇది మొదటి కేసు కాదు ఇది మొదటి సారి కాదు ఆ అబ్బాయి మీద ఇటువంటి ఆరోపణలు రావడం ఒక్కసారి అంటే ఇరికించడానికి అని అనుకోవచ్చు కానీ ఈ కేసు అన్నికంటే భిన్నంగా ఉందన్నారు. దేవుడి పేరు అడ్డుపెట్టుకొని ధర్మం కోసం పోరాటం అని చెబుతూ ఈరోజు బీజేపీ నేతలు వారి పిల్లలు చేస్తున్న పనులు చూస్తే ఆశ్చర్యం గా ఉందన్నారు. ఏది ఏమైనా తప్పు ఎవరివల్ల అయిన తప్పే అవుతుందని, నేరస్తులను కఠినంగా శిక్షి ంచాలని బీ ఆర్ ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు.

## చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

### తడిసిన ధాన్యాన్నికూడా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర,ప్రభాత వార్త :

గంగాధర మండలం మధుర నగర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిశనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తనిఖీ చేశారు.చొప్పదండి నియోజకవర్గం లోని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతులు ఆందోళనకు గురి కావద్దని రైతులకు తీసుకొచ్చిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భరోసా ఇచ్చారు.రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలు తీరు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీపిఎస్ సిస్టంతో ధాన్యం కొనుగోలు వారం రోజులు ఆలస్యం అయినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని కొనుగోలు కేంద్రంపై నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్,సంబంధిత అధికారులతో మాట్లాడి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని కేంద్రాల్లో నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువ తూకం వేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని నిబంధన మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి పంపించాలని కలెక్టర్ను కోరారు.కొనుగోలు చేసిన ధాన్యం తీసుకోకుండా మిల్లర్లు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. సర్పంచ్ వేముల భాస్కర్,వడాల రాజన్న,తుం రాజు, అంజి,సాగి అజయ్ రావు,మంత్రి మహేందర్,దాతు అంజి తదితరులు పాల్గొన్నారు

## రాసమల్ల సోమయ్య దశదిన కర్మకు హాజరైన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు

బయ్యారం,మే9,ప్రభాతవార్త:

బయ్యారం మండలం ఇర్సులాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల నాగేశ్వరరావు కుటుంబ సభ్యులను బయ్యారం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సంకపల్లి సుమన్ రెడ్డి శనివారం పరామర్శించారు. సోమయ్య ఏప్రిల్ 30న అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. సీనియర్ జర్నలిస్టు నాయిని ఇంద్రారెడ్డి, తిరుమల చంద్రారెడ్డి, పగడాల శ్రీనివాస్, రాసమళ్ల అనిల్‌యాదవ్, తొట్టి హరీష్‌యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త




## విద్యార్థులు ఉచిత సమ్మర్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలి

### మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య

మల్యాల/ ప్రభాతవార్త



మల్యాల మండల పరిధిలోని 6 నుండి 9 వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 11 నుండి 25 వరకు 15 రోజుల ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నూక పల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మడి ఆదిత్య తెలిపారు, ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు నిర్వహించే ఈ ఉచిత శిబిరంలో కుట్టుపని అల్లికలు ,మ్యూజిక్, డ్రాయింగ్, స్టోరీ టెల్లింగ్, చెస్, ఇండోర్ గేమ్స్, మ్యాథమెటిక్స్, సింపుల్ సైన్స్, ఎక్స్పరిమెంట్, క్విజ్ కాంపిటీషన్ వంటి అంశాలపై 100 మంది విద్యార్థులకు సంబంధిత ఎక్స్పర్ట్ చే ఉచిత శిక్షణను అందజేయబడుతుందని ఈ అవకాశాన్ని ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,

## కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్ కు సన్మానం

మల్యాల/ప్రభాతవార్త



రాష్ట కల్లుగీత సహకార పారిశ్రామిక సంస్థ కార్పొరేషన్ చైర్మన్ గా నియమి తులైన సందర్భంగా మోత్కూరి చంద్రశేఖర్ గౌడ్ ను కొండగట్టు గౌడ నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ ప్రచార కార్యదర్శి కోరేపు శ్రీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు, ఈ సందర్భంగా రాష్ట్రంలో కల్లు గీత కార్మికుల సంక్షేమం కొరకు పాటుపడాలని గీత వృత్తి పై ఆధారపడ్డ కుటుంబాలకు అండగా నిలవాలని చైర్మన్ ను కోరారు, అంతేకాకుండా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు లో ప్రారంభించిన గౌడ నిత్యాన్నదాన సత్రం అభివృద్ధికి సహకరించాలని కోరగా సానుకూలంగా స్పందించినటనట్లు ట్రస్ట్ నాయకులు తెలిపారు,

## నేటి వరకే జనాభా గణన స్వీయ నమోదు ప్రక్రియ

### సెన్సస్ సెల్ఫ్ ఆన్లైన్ సద్వినియోగం చేసుకోవాలి

### మల్యాల తహసిల్దార్ శ్రీనివాస్

మల్యాల/ ప్రభాతవార్త



భారత ప్రభుత్వం చేపట్టిన దేశ జనాభా లెక్కల 2027 కార్యక్రమం లో భాగంగా మొదటిసారిగా ప్రవేశపెట్టిన ఆన్లైన్ లోనేస్వీయ నమోదు విధానం లో తమ కుటుంబ సభ్యుల వివరాలను నమోదుకు గత నెల 26 నుండి ప్రారంభమైన ఈ అవకాశం మే 10 వరకు మాత్రమే ఉన్నందున ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మల్యాల మండలం తహసిల్దారు శ్రీనివాస్ కోరారు, జన గణన కార్యక్రమం మరింత వేగంగా పారదర్శకంగా ఉండేందుకు కేంద్రం అమలు చేస్తున్న స్వీయ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు,

# ఈదురు గాలులతో వర్షం

### -నేల కూలిన విద్యుత్ స్తంభాలు, వృక్షాలు

### -కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

చందుర్తి / ప్రభాతవార్త:

చందుర్తి మండలంలో శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురు గాలుల ధాటికి దేవుని తండా గ్రామపంచాయతీ పరిధిలో ఈదురు గాలులకు 3 విద్యుత్ స్తంబాలు,చెట్లు విరిగిపడ్డాయి. దీంతో దేవుని తండాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది విద్యుత్తు వెంటనే సరఫరా నిలిపివేయడంతో ప్రాణ నష్టం తప్పిందని స్థానికులు తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరా జరిగేలా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని



తండా ప్రజలు కోరారు. ఆకాశంలో ఒక్కసారిగా కారుమబ్బులుకమ్ముకుని ఈదురుగాలులతో కూడిన వర్షం సాయంత్రం కురవడంతో వాతావరణం చల్లబడింది. ఉక్కపోత, ఎండ తీవ్రతకు విలవిలలాడిన ప్రజలు ఉపశమనం పొందారు. ఈ వర్షం వల్ల కొన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రంలోని ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు వాపోయారు. ఈదురు గాలులతో వృక్షాలు నేలకొరిగాయి. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరారు.

# చందుర్తిలో క్రిస్టియన్ పాస్టర్ల అసోసియేషన్ సమావేశం

చందుర్తి / ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రం లో క్రిస్టియన్ పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి క్రిస్టియన్ పాస్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బోలుమల్ల జీవన్ పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహిస్తుంట్లు తెలిపారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఆర్డర్ ను ఆసరా చేసుకుని దళిత క్రిస్టియన్ ల పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుని ఖండిస్తూన్నమ్మన్నారు. భారతదేశంలో ఉన్న ఓసి,బిసి, ఎస్టి మైనార్టీ వాళ్ళు మతం మారితే వారి కులం రద్దు కాలేదని,దళితులు మతం మారితే ఎస్సీ హోదా రద్దు చేసి బిసి సి గా మార్చడం సరికాదన్నారు, ఈ నెల 12న కరీంనగర్ లో మందకృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగే క్రైస్తవ సన్నాహక సదస్సుకు వస్తున్న సందర్భంగా సభను విజయవంతం చేయాలనీ కోరారు, ఈ కార్యక్రమం లో జోసెఫ్ పాల్ పాస్టర్, కుమ్మరి ప్రశాంత్ పాస్టర్, పిట్టల లూకా పాస్టర్, గంగాధర ప్రకాష్, అన్నల దాస్, చెప్పాల సంజీవ్, అవునూరి ప్రభాకర్ మాదిగ, దొబ్బల ఆనంద్, లింగంపల్లి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

### అమ్మవారిని దర్శించుకొని మంత్రి శ్రీధర్‌బాబు.. ప్రత్యేక పూజలు

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ జమదగ్ని ముని సమేత శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజలందరినీ చల్లగా చూడాలని, అందరికీ సుఖశాంతులు చేకూర్చాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అడవి శ్రీరాంపూర్ గ్రామం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు వేలాదిగా తరలిరావడంతో ఆలయ పరిసరాలు భక్తజనసందోహంగా మారాయి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజి, గ్రామ సర్పంచ్ కొట్టె అన్నపూర్ణ ఉపేందర్, పిఏసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరి రావు, కమాన్‌పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు, మాజీ ఎంపిటిసి దొడ్డ గీత రాణి పాల్గొని అమ్మవారిని



దర్శించుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మ, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, యూత్ మండల అధ్యక్షుడు వినీత్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బియ్యని శివకుమార్, సర్పంచ్‌లు మెంగని సమత తిరుపతి, రాపెల్లి రాజయ్య, చిలువేరి జ్యోతి లక్ష్మణ్, చొప్పరి సంపత్, రాజేశం, ఇండ్ల కృష్ణవేణి సదానందం, నాయకులు నూనెటి కృష్ణ, మండల రమేష్, గోవిందుల ఆనంద్, కోల విజయ్, తాటిపాముల శంకర్, దొంతుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

వంద మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు

భవ్య కంటి ఆసుపత్రి వైద్యుల సేవలు

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

కార్పొరేటర్ మార్కపురి సూర్య

గోదావరి ఖని, ప్రభాతవార్త:

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 41వ డివిజన్ ఎల్బీనగర్‌లో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య ఆధ్వర్యంలో సిపిఐ జెండా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. భవ్య కంటి ఆసుపత్రికి చెందిన కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ భవ్య శిబిరానికి హాజరై ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో సుమారు వంద మందికి పైగా స్థానికులు పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు. అవసరమైన వారికి వైద్య సూచనలు, చికిత్సలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మార్కపురి సూర్య మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని



తెలిపారు. డివిజన్ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత వైద్య శిబిరాలను నిరంతరం నిర్వహిస్తామని చెప్పారు. శిబిరానికి సహకరించిన భవ్య కంటి ఆసుపత్రి వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆయన పేర్కొన్నారు.

## వేములవాడ వార్త

# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

చందుర్తి సిఐ రవీందర్

ప్రభాతవార్త కోనరావుపేట:



మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను సోదరభావంతో, శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని చందుర్తి సీఐ రవీందర్ సూచించారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ముస్లిం మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పరస్పర సహకారంతో వేడుకలు నిర్వహించాలని కోరారు. ప్రభుత్వం, పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ సామరస్య వాతావరణాన్ని కాపాడాలని తెలిపారు. యువత సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులకు దూరంగా ఉండాలని సూచించారు. పండుగ రోజున ప్రజలు ఇబ్బందులు పడకుండా అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. సమావేశంలో ముస్లిం మత పెద్దలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు సన్మానం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. శనివారం మండలం సుద్దాల లో బీజేపీ గ్రామమశాఖ అద్వర్యంలో 10వ తరగతి లో ప్రతిభ కనభరిచిన సుంకరి ఆరిక, కాశవేణి శివ కుమార్, కాశవేణి నిత్యశ్రీ, మానుక అక్షయ, సుంకరి శ్రీనిధి, బొల్లు హారిక లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, ఉపసర్పంచ్ సాయికిరణ్, బీ జేపీ గ్రామ అధ్యక్షుడు చిలువేరి కిషన్, బీజేపీ సీనియర్ నాయకులు అంబోజ లక్షి మ్రనారాయణ, సామిశెట్టి నాగరాజు, బంగారి,కార్తీక్ హరీష్, ప్రవణ్,పర్శరాములు,విద్యార్థుల తల్లితండ్రులు, గ్రామస్తులు ఉన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష ఫలితాల్లో ఊషన్నపల్లి విద్యార్థులు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



తెలంగాణ ఆదర్శ పాఠశాల సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి ప్రవేశ పరీక్షలో ఫలితాల్లో మండలంలోని ఊషన్నపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. అయిదో తరగతి చదువుతున్న అయిదుగురు పిల్లలు ఆరో తరగతి ప్రవేశ పరీక్ష రాయగా, అయిదుగురు కూడా అత్యంత ప్రతిభ కనరబరచి విజయం సాధించారు. తోట ఆరూహి 67 మార్కులు సాధించి, రాష్ట్ర స్థాయిలో 1121 ర్యాంక్, మండల స్థాయిలో, ఊషన్నపల్లి ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లకు చెందిన ఐదవ తరగతి విద్యార్థి, విద్యార్థినిలు తోట ఆరూహి, ముస్కు రిత్విక్, ఆకారపు హరినాథ్ రెడ్డి, తోట ఆరాధ్య, పొన్నాల శ్రీనిధిలు అత్యంత ప్రతిభ కనపరిచి విజయం సాధించారు. విద్యార్థులను ఎంఈఓ సిరిమల్ల మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, పలువురు అభినందించారు.

# మంథని వార్త



# మంథని నియోజకవర్గ అభివృద్ధి దుద్దిల్ల కుటుంబంతోనే సాధ్యం

## -మంథని కాంగ్రెస్ నాయకులు



మంథని ప్రభాతవార్త :

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ కు రాజకీయ భిక్ష పెట్టిందే దుద్దిళ్ల కుటుంబమని, అలాంటి కుటుంబాన్ని విమర్శించడం సిగ్గుచేటని మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాత్రికేయుల సమావేశం లో మాట్లాడారు.ఈ సందర్భంగామండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, విద్యుత్ నియంత్రణ మండలి సభ్యుడు శశి భూషణ్ కాచే, మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, డిసిసి అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం లు మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు, శీను బాబు ల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లవేళలా ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. శ్రీను బాబును ప్రతిసారి ఏదో ఒక కార్యక్రమంలో విమర్శించడమే ధ్యేయంగా పుట్ట మధు వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. అడవి సోమనపల్లి ప్రాంతంలో వరి కొనుగోలు జాప్యం జరుగుతుందని పుట్ట మధు మాట్లాడిన తీరు సరైనది కాదన్నారు. ఆ ప్రాంతంలో వరి కోతలు ఆలస్యంగా జరగడం వల్ల ప్రతి సంవత్సరం కొనుగోలు ఆలస్యం జరుగుతుందే తప్ప శ్రీధర్ బాబు, శీను బాబులకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రతినిత్యం రైతుల శ్రేయస్సు కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను తమ నాయకుడు శ్రీధర్ బాబు ఇప్పటికె అధికారాలకు ఆదేశాలు జారీ చేశాడని అన్నారు. మంథని బస్టాండులో అకాల వర్షంతో నీరు నిండడంతో మాజీ ఎమ్మెల్యే హంగామా చేశాడని విమర్శించారు. మేడారం జాతర సమయంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలతో చిన్న లోపం ఏర్పడి వర్షపు నీరు బయటకు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. మా నాయకుడు శ్రీధర్ బాబు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంథని బస్టాండ్‌ను సందర్శించి మహిళలు ప్రయాణికులతో మాట్లాడి మహాలక్షి ్మ పథకం గురించి ఆరా తీసి మూత్రశాలలు, ప్రయాణికులకు రెస్ట్ రూమ్, బాలింతలకు తల్లిపాలు ఇచ్చేందుకు రూములను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. దీనికోసం సంబంధిత మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి 95 లక్షల రూపాయలు మంజూరు చేయించారన్నారు. మేడారం జాతర శివరాత్రి పండుగల వల్ల టెండర్ల నిర్వహణలో జాప్యం జరిగిందన్నారు. ఈ నిధులతో పాటు మరిన్ని నిధులు వెచ్చించి మంథని బస్టాండును సుందరికరిస్తామని వారు స్పష్టం చేశారు. గోదావరి పుష్కరాల వరకు మంథని బస్టాండు మోడల్ బస్టాండ్ గా తీర్చిదిద్దుతామన్నారు. మంథని నియోజకవర్గన్ని రానున్న రెండున్నర సంవత్సరాలలో మూడింతల అభివృద్ధి చేస్తామన్నారు. మంథని బస్టాండులో పుట్ట లింగమ్మ పేరును తాము తొలగించామని అనడం సబబు కాదని ఎన్నికల కోడ్ వల్ల వాటిని అధికారులు తొలగించారన్నారు. దీనిని ఆసరాగా చేసుకుని తమ నాయకుని విమర్శించడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అడవి సోమనపల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని 250 పైచిలుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించిన ఘనత మంత్రి శ్రీధర్ బాబుకే దక్కుతుందన్నారు. పుట్ట మధు భాష తీరు కారణంగానే మా పార్టీ నాయకులు విమర్శిస్తున్నారన్నారు. పుట్ట మధు భాష శైలిని, వ్యవహార శైలిని మార్చుకోకపోతే తగిన బుద్ధి చెబుతామన్నారు. మంత్రి శ్రీధర్ బాబు చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు ఆరవసారి సైతం అధిక మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిలర్ పెంటరి రాజు, పోలు శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోటికార్ కిషన్ జి, మంథని సురేష్, అజీమ్ ఖాన్, తోకల మల్లేష్, లైసెట్టి రాజు, శ్రీపతి బానయ్య, జంబోజు సమ్మయ్య లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వాన కాలం సీజన్‌లో సన్న రకాల సాగు చేపట్టాలి

మండల వ్యవసాయ అధికారి జె.అనూష

ఖమ్మంపల్లి రైతు వేదికలో రైతు వారం

ఆయిల్ ఫామ్ రైతులకు గెలల చెక్కుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:



వాన కాలం సీజన్‌లో సన్న రకాల సాగు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి జె.అనూష పేర్కొన్నారు. శనివారం ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ద్వారా రైతు వారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు నేల యొక్క ఆరోగ్యము పట్ల శ్రద్ధ వహించాలని, నిరంతరం ఒకే పంట వేయకుండా పంట మార్పిడి చేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. మోతాదుకు మించి అధిక ఎరువుల వినియోగం చేయడం వల్ల భూసారం దెబ్బతిని కలిగే నష్టాలను రైతులకు క్షుణ్ణంగా తెలియజేశారు. ముఖ్యంగా 2026 వాన కాలం సీజన్ లో రైతులు సాగు చేయాల్సిన సన్న రకాల పంటలు, ఇతర పంట రకాల గురించి అవగాహన కల్పించారు. ఉద్యాన శాఖ అధికారులు సైతం రైతులతో మాట్లాడి కూరగాయలు, పండ్లతోటల సాగుపై అవగాహన కల్పించడంతో పాటు ఆయిల్ పామ్ పంట సాగులోని మెళకువలు, లాభాలను వివరించి ఆయిల్ ఫామ్ రైతులకు గెలల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కె.శ్రీలేఖ, హెచ్.ఈ.ఓ రాజశేఖర్, ఆయిల్ ఫామ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ అజయ్, ఇరిగేషన్ ఏఈ, ఎలక్ట్రిసిటీ లైన్ మెన్, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, రైతులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాణ్యమైన విద్య

ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్



**రామగిరి ప్రభాతవార్త** కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అన్ని సౌకర్యాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ అన్నారు. ఈ కళాశాల కమాన్ పూర్ మండలంలోని రొంపిగుంట, జూలపల్లి, పేరాపల్లి తోపాటు పెద్దపెల్లి మండలంలోని సబ్బితం, రంగాపూర్, రామగిరి మండలంలోని కల్వచర్ల పన్నూరు, సెంటినరీ కాలనీ నాగేపల్లి, బేగంపేట, ఆదివారం పేట, నవాబ్ పేట, రాజాపూర్, లద్నాపూర్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో ఆర్టీసీ బస్సు సౌకర్యం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన కళాశాల వివరాలను తెలియజేశారు. ఈ ప్రభుత్వ కళాశాలలో ఉచిత విద్య ఉచిత ప్రవేశం ఉచిత పుస్తకాల పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందులో ఆధునిక సైన్స్ ల్యాబులు ప్రతిరోజు స్టడీ అవర్స్ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్పొరేట్ కళాశాల ధీటుగా బోర్డులతో (ఐఎఫ్ పి!! ఐడిపి) విద్య ఎప్ సెట్ , నీట్, ఐఐటిజేఈఈ కోచింగ్ నిర్వహించడం జరుగుతుందని విద్యార్థుల భద్రత కోసం కళాశాల లో సీసీటీవీ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బీటెక్ మరియు ఫార్మసీ చదవాలి అనుకునే వారికి ఉచిత విద్య అందించడం జరుగుతుంది అని స్పష్టం చేశారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి సంవత్సరం జిల్లా మరియు రాష్ట్రంలోనే విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల కొరకు ఆధునిక గ్రంథాలయ సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే యోగా ధ్యాన తరగతులను నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇందులో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఇసి తరగతులు నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. కాగా గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరే విద్యార్థులు ప్రిన్సిపాల్ సెల్ నెంబర్ 960 3377950 కు సంప్రదించాలని కోరారు.

# ఘనంగా స్వామివారి మాస కళ్యాణం

రామగిరి ప్రభాతవార్త:



కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహస్వామి వారి మాస కల్యాణ వేడుకలు శని వారం ఘనంగా నిర్వహించారు. ఆది వరాహస్వామి క్షేత్రం ఆవరణలో స్వామి వారి మాస కళ్యాణ మహోత్సవం కార్యక్రమం వేద మంచోత్సవాల మధ్య మాస కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఆదివరాహస్వామి దేవస్థానం చైర్మన్ ముస్త్యాల దామోదర్ తో పాటు డైరెక్టర్లు, బాద్రపు శంకర్, కొంతం శ్రీనివాస్, బొజ్జ సతీష్ పూజారులు రామా ఆంజనేయులు, భక్త జనులు పాల్గొన్నారు.

# హన్మాంతరావు దీక్ష కు అసంపల్లి మద్దతు



**మంథని ప్రభాతవార్త :**జనగణనలో బిసి వర్గాలను చేర్చాలని దీక్ష చేస్తున్న ప్రభుత్వ సలహాదారుడు వి.హన్మంతరావు దీక్ష కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అసంపల్లి శ్రీనివాస్ (వాసు )మద్దతు తెలిపారు. శనివారం హైదరాబాద్ లో నిరాహార దీక్ష చేస్తున్న అయన కు వాసు అండగా నిలిచారు. కులగణన చేసి 60 శాతం ఉన్న బీసీ లకు తగు న్యాయం చేయాలని నిరాహార దీక్ష చేస్తున్న వి హనమంత రావు (బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహా దారు) ఆశయం నెరవేరాలని అయన కోరారు.

# జేఎన్టీయూలో ఇంజనీరింగ్ విభాగ ఎంట్రన్స్ పరీక్ష ప్రారంభం



**రామగిరి ప్రభాతవార్త:**మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఇంజనీరింగ్ విభాగ ఎంట్రన్స్ పరీక్ష ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరిగే పరీక్షలో మొదటి రోజున మొదటి సెషన్ లో 90 మందికిగాను 84 మంది హాజరైనారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలో 90 మందికి 83 మంది పరీక్ష రాశారు. మెకానికల్ ప్రొఫెసర్ చెరుకు శ్రీధర్ రెడ్డి పరిశీలకులుగా వ్యవహరించారు. రామగిరి ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# బొడ్రాయి స్థిర ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని రూరల్ ప్రభాతవార్త :

మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన భూలక్ష్మి, మహాలక్షి ్మ ,సహిత బొడ్రాయి స్థిర ప్రతిష్ట పోచమ్మ కొలుపు కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామ గ్రామ సర్పంచ్ అర్ల నాగరాజు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు. గ్రామ ప్రజలు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మంత్రి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# 11 నుంచి ముత్తారం ప్రభుత్వ కళాశాలలో విద్యా వారోత్సవాల నిర్వహణ

ముత్తారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్

**ముత్తారం, ప్రభాతవార్త:** ఈ నెల 11 నుంచి ముత్తారం ప్రభుత్వ కళాశాలలో విద్యా వారోత్సవాలను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 11 నుండి 17 వరకు విద్యా ప్రణాళిక వారోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. వారం రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో విద్యార్థులకు విద్యా విషయాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. విద్యా ప్రణాళిక వారోత్సవాల ద్వారా కళాశాల ప్రాముఖ్యతను వివరించడంతో పాటు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష ్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ వారోత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గతంలో ఎన్నడూ జరగని విధంగా పెద్దపల్లి అభివృద్ధి

- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించండి
- రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకే బైపాస్ రోడ్డు
- 12.1 కిలోమీటర్ల దూరంతో రూ.82 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం
- అందరం కలిసి అభివృద్ధికి అడుగులు వేద్దాం
- ప్రభుత్వ విప్, శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు



పెద్దపల్లి, ప్రభాతవార్త:



గతంలో ఎన్నడూ జరగని విధంగా పెద్దపల్లి అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు అన్నారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో రూ.82 కోట్లతో నూతనంగా నిర్మించే బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణరావు మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని పార్టీలకు అతీతంగా బైపాస్ రోడ్డు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి రూ. 82 కోట్లతో బైపాస్ రోడ్డు మంజూరు చేయడం శుభ సూచకం అని, పెద్దపల్లి నియోజకవర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి మంత్రుల సహకారంతో చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి లో ఎన్నడు లేని విధంగా బస్సు డిపో, జిల్లా కోర్టు భవనం, డబల్ లైన్ రోడ్ల నిర్మాణాలు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, మినీ ట్యాంక్ బండ్ల నిర్మాణాలు, బ్యాడ్మింటన్ కోర్టులు, నూతన వాటర్ ట్యాంకుల నిర్మాణాలు, సెంట్రల్ లైటింగ్లు, మండలాల నుండి జిల్లా కేంద్రానికి రోడ్డు మార్గాన్ని సులభతరం చేసే దిశగా డబల్ రోడ్డులు, దేవాలయాల అభివృద్ధి అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని సుల్తానా బాద్ పెద్దపల్లి పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దు తున్నామని అలాగే అమృత్ పథకం ద్వారా మంచి నీటి ట్యాంకులను నిర్మిస్తూ ప్రజల అవసరాలను తీస్తున్నామని గుర్తు చేశారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల నుండి నిట్టూరు, చందపల్లి మీదుగా అప్పన్నపేట వరకు 12 కిలో మీటర్ల మేరకు డబల్ లైన్ రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ తో కూడిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈరోజు పనులు ప్రారంభించుకోవడం ఆనందదాయకం అని అన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రజలందరూ సహకరిస్తూ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య ,పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య , సుల్తానాబాద్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా లైబ్రరీ చైర్మెన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కౌన్సిలర్స్ ములుగూరి కమల్, కొమ్ము సుధాకర్, గుజ్జుల కుమార్, ఫణీంద్ర, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, స్థానిక సర్పంచు, గ్రామ పాలకవర్గం, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు. డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఆరే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించాలి

- టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి రగుడులో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం కల్పించిన సౌకర్యాలు, దిగుబడి వివరాలు, హమాలీల గురించి ఆరా తీశారు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చిన వెంటనే జాప్యం చేయకుండా తూకం వేయాలని, అందుకు సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. స్థానిక రైతులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పూర్తయింది అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు వాహనాల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించే అవకాశం ఉందని, జాప్యం చేయకుండా తరలించాలని, మిల్లుల్లో ధాన్యం బస్తాలు త్వరగా అన్ లోడ్ అయ్యేలా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ , మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ జయంత్, తదితరులు ఉన్నారు.

# ఉరుములు,మెరుపులతో కూడిన వర్షం

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- ఇబ్బందులు పడిన రైతులు

రుద్రంగి ప్రభాత వార్త :





రుద్రంగి మండలంలో కురిసిన అకాల వర్షం రైతులకు కన్నీళ్లు మిగిల్చింది. శనివారం సాయంత్రం జామున ఈదురుగాలు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన బస్తాలు, ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ధాన్యపు రాసులపై టార్పాలిన్ కవర్లు లేక తడిచిన ధాన్యం. లారీలు రాకపోవడంతో తూకం వేసిన బస్తాలు తరలించడం లేదన్నారు. మరోవైపు వర్షాలకు ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి ధాన్యం కుప్పల్లోకి భారీగా వర్షంనీరు రావడంతో రైతులు ఆందోళచెందారు. మండల కేంద్రంలోని ఒడ్డెర కాలనిలో ఏర్పాటు చేసిన ప్యాక్స్ కొనుగోలు కేంద్రంలో నాలుగు రోజుల క్రితం కొనుగోలు చేసిన ధాన్యం రైస్ మిల్లులకు తరలించకపోవడంతో సూమారు 2 లారీల ధాన్యం బస్తాలు అకాల వర్షానికి తడిసి పోయిందనిని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యం బస్తాలపై టార్పలిన్ కవర్లు కప్పినప్పటికి వర్షం వరద నీరు ధాన్యం కుప్పల కిందనుంచి బస్తాలు పూర్తిగా తడిసి పోయాయి. రైతులు లారీలు కొరత లేకుండా కొనుగోలు చేసిన ధాన్యంను వెంటవెంటనేతరలించాలని అన్నారు. అలాగే ధాన్యం కొనుగోల్లు వేగవంతంచేయాలని రైతులు కోరుతున్నారు.

# స్వీయ గణనలో అందరూ పాల్గొనాలి

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



స్వీయ జనగణనలో నేడు అనగా ఈ నెల 10 ఒక్క రోజే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. 2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నదని తెలిపారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. బ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన నమోదు చేసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి సులభంగా నమోదు చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకొని వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయ గణన ఆన్లైన్ నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని స్పష్టంచేశారు.

# కూలిన వృక్షానికి కొత్త జీవం.

-సింగరేణి ఆర్జీ1లో 80 ఏళ్ల రావి చెట్టుకు పునఃప్రతిష్ట

-పర్యావరణ బాధ్యతను కార్యాచరణతో చూపించిన జియం లలిత్ కుమార్

-పక్రృతి సంరక్షణకు సింగరేణి నుంచి మరో సందేశం

గోదావరిఖని ,ప్రభాతవార్త:



రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అరుదైన పర్యావరణ చైతన్య ఘటన చోటుచేసుకుంది. గాలి వానల ధాటికి నేలకొరిగిన దాదాపు 80 ఏళ్ల చరిత్ర కలిగిన భారీ రావి చెట్టుకు సింగరేణి అధికారులు కొత్త జీవం పోశారు. కేవలం ఒక చెట్టును తరలించడం కాదు... ప్రకృతిపట్ల బాధ్యతను కార్యరూపంలో చూపించిన చర్యగా ఇది నిలిచింది.ఆర్జీ1 ఏరియా పరిధిలోని జీడీకే11 ఇంక్లైన్ గని సమీపంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల కారణంగా పురాతన రావి చెట్టు వేరుతో సహా కూలిపోయింది. స్థానికులకు ఆ చెట్టు ఒక జ్ఞాపకం. దశాబ్దాలుగా కార్మికులకు నీడనిచ్చిన ఆ వృక్షం నేలమట్టం కావడంతో ప్రాంతీయ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయం తెలుసుకున్న ఆర్జీ1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ వెంటనే స్పందించారు. చెట్టును తొలగించడం కాకుండా, దాన్ని కాపాడి తిరిగి నాటాలనే నిర్ణయం తీసుకున్నారు. సింగరేణి సెంట్రల్ నర్సరీ నిపుణుల సహకారంతో వృక్షాన్ని శాస్త్రీయ పద్ధతిలో జాగ్రత్తగా తరలించి, జంక్షన్ రోడ్ సమీపంలో మళ్లీ ప్రతిష్ఠించారు.ఈ కార్యక్రమంలో జియం లలిత్ కుమార్ స్వయంగా పాల్గొని వృక్షాన్ని నాటడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది."పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం నినాదం కాదు... ప్రతి ఒక్కరి బాధ్యత. పెద్ద వృక్షాలను కాపాడడం ద్వారా ప్రకృతి సమతుల్యతను రక్షించవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో జీడీకే11 గ్రూప్ ఆఫ్ మైన్స్ ఏజెంట్ చిలుక శ్రీనివాస్, డిజియం ఫారెస్ట్ ఆఫీసర్ కర్ణ, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజియం సి.యస్.పి ఫైడిశ్వర్, సీనియర్ పీఓ హనుమంతరావు, ఏఐటీయూసీ ప్రతినిధి రాజు తదితర అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.పారిశ్రామిక అభివృద్ధి మధ్య పర్యావరణ పరిరక్షణను సమన్వయం చేయడం ఎంత ముఖ్యమో ఈ చర్య మరోసారి గుర్తుచేసిందని స్థానిక పర్యావరణ ప్రేమికులు అభిప్రాయపడ్డారు.చెట్లు నరికే ఘటనలు పెరుగుతున్న సమయంలో, కూలిన చెట్టుకే పునర్జన్మ ఇవ్వడం అభినందనీయం" అని పలువురు పేర్కొన్నారు.సింగరేణి సంస్థ గత కొన్నేళ్లుగా గ్రీన్ బెల్ట్ అభివృద్ధి, భారీ స్థాయిలో మొక్కల నాటకం, పర్యావరణ పరిరక్షణ చర్యలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. తాజాగా 80 ఏళ్ల రావి చెట్టును కాపాడి పునఃప్రతిష్ఠ చేయడం ద్వారా, ప్రకృతిని సంరక్షించడంలో సంస్థ తన నిబద్ధతను మరోసారి చాటుకుంది.